
సూర్య
www.suryaa.com
# ప్రజ్ఞ
suryaapragna71@gmail.com
బుధవారం 15 నవంబర్ 2023 పేజీలు 8

SSC

## ఎస్ఎస్‌సి పరీక్షల క్యాలెండర్



# గ్రూప్-2 ప్రిలిమ్స్ ఫిబ్రవరి 2024లో జరిగితే..

## TSPSC Group(1) Prelims Previous Paper









సూర్య

బుధవారం 15 | నవంబర్ | 2023

## APPSC GROUP-2 Exam

# గ్రూప్-2 ప్రిలిమ్స్ ఫిబ్రవరి 2024లో జరిగితే.....?

చాలామంది ఉద్యోగార్ధులు అనుకుంటున్న మాట... ఈ నెల చివరికి గ్రూప్-2 నోటిఫికేషన్ రాదు. ఇది వారిలో బలమయిన అనుమానం. ఎందుకంటే నోటిఫికేషన్ వస్తుందన్న ప్రకటనల పరంపరకు ఉద్యోగార్ధులు అలవాడు పడినారు. కనుక ఎపిపిఎస్సీ తరుపున ఎలాంటి అధికారిక ప్రకటన వచ్చినా అభ్యర్ధులు నమ్మకంతో ఉండడం లేదు. దీనికి తోడు ప్రిపరేషన్ని కూడా కొంతమంది పక్కన పెట్టేశారు. మరికొంత మంది మధ్యలో ప్రిపరేషన్కి కామాపెట్టి ఉద్యోగ ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు. ప్రకటన వస్తే ప్రిపేరవుదాం, లేకపోతే వేరే బతుకుతెరువు చూసుకుందామన్నది వారి అభిప్రాయం.

కాగా మీరు ఇక్కడ ఒకటి గమనించారా? ఈ సంవత్సరం ఏప్రిల్ చివరన నూతన సిలబస్, పరీక్షల పాట్రన్ వచ్చింది. అనంతరం 500 గ్రూప్-2 ఉద్యోగాలన్న విషయం వెలువడింది. అనంతరం తాజాగా 1000 పోస్టుల వరకు గ్రూప్-2 అనేది స్థిరపడింది. అంటే ఏ.పి.పి.ఎస్సీ నుండి గానీ ప్రభుత్వం నుండి గానీ నోటిఫికేషన్లకి సంబంధించిన అంశం నత్తనడక నడిచినా కదలికలు మాత్రం స్పష్టంగా ఉన్నాయని తెలుస్తున్నది. ఈరోజు కాకపోయినా రేపయినా గ్రూప్-2 ఉద్యోగ ప్రకటన వస్తుంది. అందుకు సంబంధించిన కదలికలు జరుగుతున్నాయి అన్న విషయాన్ని అభ్యర్ధులు గుర్తించాలి.


ఒక్కసారి అభ్యర్ధులు తమని తాము ప్రశ్నించుకోవలసినది ఒకటున్నది. అది గ్రూప్-2 ఈ నవంబరు నెల చివరన వచ్చి ప్రిలిమ్స్ కనక ఫిబ్రవరిలో జరిగితే మన పరిస్థితి ఏమిటి? గత నాలుగు సంవత్సరాల నుండి చదువుతూ వస్తున్నాం. చివరలో .... ఎలా?... అన్నది ఆలోచించాలి. నాకు తెలిసి గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షలకు ప్రకటనలు ఇంచుమించుగా ఒకదాని వెంబడి మరొకటి రావచ్చును. ముందు మాత్రం గ్రూప్-2నే వచ్చే అవకాశాలు మెండుగా కనబడుతున్నాయి.

ఇక్కడ విచిత్రం ఏంటంటే చాలామంది అభ్యర్ధులు ఇప్పటికీ ఫలానా సబ్జెక్టులో ఏమి చదవాలి? ఎలా మొదలెట్టాలి? అన్న ఆది దశలోనే ఉండడం. మరి కొందరు రకరకాల పుస్తకాల వేటలో ఉండడం. ఇంకా వేటాడుతూనే ఉంటే పరీక్షను పట్టేదెన్నడు? ఒక్కటి మాత్రం నిజం. చాలా కొద్దిమంది మాత్రం అత్యంత సీరియస్గా ప్రిపేరవుతున్నారు. వాళ్ళ ప్రిపరేషన్ ఎంత బలంగా ఉందంటే కొండచరియలు విరిగిపడినా వదలని పరిస్థితి. మీకు తెలుసా? సీరియస్గా ప్రిపరేషన్ చేసే అభ్యర్ధులు ఇప్పటికే రెండోసారి రిపీట్ చివరిదశలో ఉన్నారు. మీకెలా తెలుసు? అని మీరడగవచ్చు. నాకు వాట్సప్లో ప్రశ్నలు పంపించి ఆన్సర్లు రాబడుతుంటారు. వాళ్ళు నాకు పంపే ప్రశ్నల స్థాయిని బట్టి వారి ప్రిపరేషన్ అంచనా వేయగలం.

ఇపుడు అసలు విషయం...... 2024 ఫిబ్రవరిలో ప్రిలిమ్స్ జరిగితే మనలోంచి ధైర్యంగా రాసేది ఎంతమంది? ఎంతమంది మనోనిబ్బరంతో గ్రూప్-2 ప్రిలిమ్స్కి సిద్ధంగా ఉన్నారు? నేను....నేను....నేను... అని చెపుతున్నవారందరికీ కోటి కృతజ్ఞతలు. కానీ అనుమానాస్పదంగా తలలు ఊపేవారు ఈ రెండు నెలల్లో (డిసెంబరు, జనవరి) ప్రిపరేషన్ని రిఫర్ చేయడం కష్టం. ఉరుము ఉరిమి మంగళంపై పడ్డట్టుగా రాబోయే రోజుల్లో ఏదో ఒకరోజు సడన్గా నోటిఫికేషన్ వెలువడవచ్చు. అపుడు పుస్తకాలను పట్టుకుంటే ప్రిపరేషన్ కష్టం అవుతుంది. కనుక ఫ్రెషర్స్ అయితే ప్రస్తుతం కేవలం ఫిబ్రవరిలోని ప్రిలిమ్స్కే ప్రిపేరవ్వడం మంచిది. మెయిన్స్ జోలికి వెళ్ళవద్దు. అంతవరకెందుకు, సీరియస్గా ప్రిపేర్ అయ్యేవారు కూడా ప్రస్తుతం మెయిన్స్ పక్కన పెట్టి ప్రిలిమ్స్కే ప్రిపేరవ్వాలి. ఎందుకంటే ఇప్పటికే మెయిన్స్కి ఒక రౌండ్ ప్రిపరేషన్ పూర్తి చేసి ఉండాలి. ప్రిలిమ్స్ మాత్రం ఫిబ్రవరికి అటు ఇటుగా ఉండొచ్చు. కనుక మీరు ప్రిపరేషన్ ఆపకండి.

ఇక చిన్నచిన్న ఉద్యోగాలు చేసేవారు కూడా ఉద్యోగ ప్రకటన వెలువడిన వెంటనే చేసే పనికి సెలవు ఇచ్చి ప్రిపరేషన్ పై సీరియస్గా కూర్చోండి. వేయి గ్రూప్-2 ఉద్యోగాలు కదా! కనుక ప్రిపేరవ్వండి.

**ఏపీపీఎస్సీ నుండి నోటిఫికేషన్లకి సంబంధించిన అంశం నత్తనడక నడిచినా కదలికలు మాత్రం స్పష్టంగా ఉన్నాయని తెలుస్తున్నది. గ్రూప్-2 ఈ నవంబరు నెల చివరన వచ్చి ప్రిలిమ్స్ ఫిబ్రవరిలో జరిగితే మన పరిస్థితి ఏమిటి? ప్రిలిమ్స్ జరిగితే మనలోంచి ధైర్యంగా రాసేది ఎంతమంది? మీ ప్రిపరేషన్ ఎలా సాగుతోంది.. ఫ్రెషర్స్ అయితే ప్రస్తుతం కేవలం ప్రిలిమ్స్కే ప్రిపేరవ్వడం మంచిది. మెయిన్స్ జోలికి వెళ్ళవద్దు. అంతవరకెందుకు, సీరియస్గా ప్రిపేర్ అయ్యేవారు కూడా ప్రస్తుతం మెయిన్స్ పక్కన పెట్టి ప్రిలిమ్స్కే ప్రిపేరవ్వాలి. గ్రూప్-1 ప్రిలిమ్స్, గ్రూప్-2 ప్రిలిమ్స్ ఈ రెండింటిలోనూ 70% సిలబస్ కామన్గానే ఉంది. కనుక ఒకే ప్రిపరేషన్తో రెండు పరీక్షలు రాయవచ్చును.**



**గ్రూప్-2 ప్రిలిమ్స్లో ఏమున్నాయి?**

గ్రూప్-2 ప్రిలిమ్స్లో ఏమున్నాయి? ఒకటి, ఇండియన్ హిస్టరీ మొత్తం, జాగ్రఫీ అంతా, మరియు కరంట్ ఎఫైర్స్, మెంటల్ ఎబిలిటి మరియు నూతనంగా 30మార్కులకి ...... ప్రవేశపెట్టిన ఇండియన్ సొసైటి. ఇక ఇండియన్ సొసైటీలో ఎలాంటి ప్రశ్నలు అడుగుతారో మనకి ఇంతవరకు తెలియదు. ఎందుకంటే ఈ టాపిక్ మొదటిసారిగా ప్రవేశపెట్టారు కనుక. కనుక మనం ఇపుడు చెప్పుకున్న ఈ ఐదు విభాగాలను కవర్ చేయాలి. నాకు తెలిసి మీరు కవర్ చేసే ఉంటారని అనుకుంటున్నాను.

నిజానికి గ్రూప్-2 కి ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్ ప్రిపేర్ కావాలి. ప్రిలిమ్స్ నాటికే దాదాపుగా మెయిన్స్ ప్రిపరేషన్ని పూర్తి చేసుకొని ఉండాలి. కానీ అలా కానపుడు కనీసం ఇపుడైనా మెయిన్స్ని పక్కన పెట్టి ప్రిలిమ్స్ కన్నా ప్రిపేరయితే చాలా మంచిది. మెయిన్స్ని ప్రిలిమ్స్ని మనం క్లియర్ చేసినపుడు చూద్దాము.

ఇండియన్ హిస్టరీలో ఎక్కువగా కల్చర్ విభాగం పై దృష్టి పెట్టండి. జాగ్రఫీలో ఫాక్ట్స్ పై దృష్టి పెట్టండి. కరంట్ ఎఫైర్స్ని అత్యంత లోతుగా ప్రిపేర్ అవ్వాలి. ఇక మెంటల్ ఎబిలిటి మీకు కొట్టిన పిండే కదా! ఇక ఇండియన్ సొసైటీకి వచ్చేసి సామాజిక అంశాలపై పట్టు సాధించండి.

నాకు మొన్న ఒక ఏస్పిరెంట్ అడిగారు... సార్!, నాకు మెంటల్ ఎబిలిటీ అంతగా రాదు, నేను ఆర్ట్స్ స్టూడెంట్ని. కనుక మిగిలిన విభాగాలపై బాగా పట్టుంది అని. కానీ ఇది కుదరదు. దాదాపుగా అన్ని విభాగాలపై సమాన పట్టు ఉండాలి. మెంటల్ ఎబిలిటి ప్రిపరేషన్లోని బలహీనతను, మిగిలిన విభాగాలలో బలంగా మార్చుకుంటే చాలదు. మెంటల్ ఎబిలిటీ కూడా సమాన స్థాయిలోనే ప్రిపేర్ అవ్వాలి. సో! ప్రిలిమ్స్లోని అన్ని విభాగాలపై పట్టు సాధించాలన్నది గుర్తు పెట్టుకోండి. ఈనెల చివరన ఉద్యోగ ప్రకటనలు వస్తాయన్న బలమయిన భావజాలంతో ఉండండి. సింపుల్గా చెప్పాలంటే ఆశావాదంతో ఉండండి. ఫిబ్రవరి 2024లోనే ప్రిలిమ్స్ జరుగుతుందన్న భావనతోనే ప్రిపరేషన్ చేయండి. మనసా, వాచా, కర్మేణా సిస్టంని నమ్మండి. ఎందుకనో ఉద్యోగ ప్రకటనలు ఆలస్యం అవుతున్నాయి. ఈ నిజాన్ని మనం చూస్తున్నాం.... అనుభవిస్తున్నాం.... ఈ నిజంలో మనం ఉన్నాం. కానీ నోటిఫికేషన్ వస్తుందనేది కూడా నిజమే. అపుడు, అంటే నోటిఫికేషన్ వచ్చిన తరువాత మనం చేసేదేమీ లేదు. కంగారు పడటం తప్ప.

మై డియర్ ఫ్రెండ్స్, ప్రిపరేషన్కి అంతుండదు, ఎంత చదివినా ఇంకా మిగిలే ఉంటుంది. కనుక ఒక బుక్కో, ఒక ఆన్లైన్ యాప్ కో స్టిక్ ఆన్ అవ్వండి. నాకు తెలిసి మీరు బాగానే చదివారు. ఈ డిసెంబరు నెలలో కూడా ప్రిలిమ్స్కి, మిగిలిన అంశాలు ఏమన్నా ఉంటే చదవండి.

జనవరి-24 నెలలో తొలి 15 రోజులు కూడా ప్రిలిమ్స్ ప్రిపరేషన్లోనే ఉండండి. ఇక జనవరి 15 నుండి ప్రిలిమ్స్ ఫిబ్రవరిలో ఏ తేదీన జరిగితే ఆ తేదీ వరకు ప్రిలిమ్స్ ప్రిపరేషన్ని రివ్యూ లేదా రిపీట్ చేయండి. ఇలా షెడ్యూలు వేసుకోండి. కొంచెం వెనకా ముందు గ్రూప్-1 ప్రిలిమ్స్ కూడా రావచ్చు. గ్రూప్-1 ప్రిలిమ్స్, గ్రూప్-2 ప్రిలిమ్స్ ఈ రెండింటిలోనూ 70% సిలబస్ కామన్గానే ఉంది. కనుక ఒకే ప్రిపరేషన్తో రెండు పరీక్షలు రాయవచ్చును. కనుక ఏతా-వాతా నేను చెప్పేదేమంటే గ్రూప్-2 ప్రిలిమ్స్ ఫిబ్రవరిలో జరుగుతుందని, ఒకవేళ ఫిబ్రవరిలోనే జరిగితే సంసిద్ధతలో మీరెక్కడున్నారు? అన్నది ఆలోచన చేయండి... మరి బెస్ట్ ఆఫ్ లక్.



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

# 'నిట్' ఆంధ్రప్రదేశ్లో రీసెర్చ్ ప్రోగ్రామ్లు

పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(నిట్ ఆంధ్ర)-ఎంఎస్ (రీసెర్చ్), పీహెచ్డీ 2023 డిసెంబరు సెషన్ ప్రోగ్రామ్లలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. పీహెచ్డీలో ఫుల్ టైం, పార్ట్ టైం, అండర్ ప్రాజెక్ట్ కేటగిరీలు ఉన్నాయి. రిటెన్ టెస్ట్, ఇంటర్వ్యూల ద్వారా అడ్మిషన్స్ ఇస్తారు. పీహెచ్డీ ఫుల్ టైం అభ్యర్ధులకు హాఫ్ టైం రీసెర్చ్ అసిస్టెంట్షిప(హెచ్టీఆర్ఏ) లభిస్తుంది.

**పీహెచ్డీ విభాగాలు:**

బయోటెక్నాలజీ, కెమికల్, సివిల్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, మెకానికల్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్, సైన్సెస్, మేథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లీష్, మేనేజ్మెంట్

**ఎంఎస్ (రీసెర్చ్) విభాగాలు:**




బయోటెక్నాలజీ, కెమికల్, సివిల్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, మెకానికల్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్

**అర్హత వివరాలు**

పీహెచ్డీ ప్రోగ్రామ్లో ప్రవేశానికి సంబంధిత స్పెషలైజేషన్తో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ప్రథమ శ్రేణి మార్కులు తప్పనిసరి. నెట్/గేట్ వ్యాలిడ్ స్కోర్ ఉండాలి. డీఎస్టీ/సీఎస్ఐఆర్/యూజీసీ/ఎన్బీహెచ్ఎం నుంచి ఫెలోషిప్ అర్హత ఉన్నవారు కూడా అప్లయ్ చేసుకోవచ్చు.

పార్ట్ టైం అభ్యర్ధులకు రీసెర్చ్ ఆర్గనైజేషన్లు/అకడమిక్ ఇన్స్టిట్యూషన్లు/ఇండస్ట్రీలలో కనీసం రెండేళ్లు పనిచేసిన అనుభవం ఉండాలి.

ఎంఎస్ రీసెర్చ్ ప్రోగ్రామ్లో ప్రవేశానికి బీఈ/బీటెక్ ఉత్తీర్ణతతోపాటు రీసెర్చ్ ఆర్గనైజేషన్లు/అకడమిక్ ఇన్స్టిట్యూషన్లు/ఇండస్ట్రీలలో కనీసం రెండేళ్లు పనిచేసిన అనుభవం ఉండాలి.

ముఖ్య సమాచారం

**దరఖాస్తు ఫీజు:**

జనరల్ అభ్యర్ధులకు రూ. 1,000, దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్ధులకు రూ. 500

ఆన్లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: డిసెంబరు 1

వెబ్సైట్: www.nitandhra.ac.in

# TSPSC Group-I (Prelims) PREVIOUS PAPER

(గత వారం తరువాయి...)

**121. కుతుబ్ షాహీ కాలంలో హిందూ మరియు ముస్లిం ప్రముఖులు ఇద్దరూ 'కులా' మరియు 'ఖబా' లతో కూడిన దుస్తులను ధరించేవారు. ఈ రెండు పదాల అర్థం ఏమిటి?**

1. టోపి మరియు పొడవైన కోటు
2. ప్యాంటు మరియు బెల్ట్
3. చొక్కా మరియు ధోతి
4. హెడ్‌బ్యాండులు మరియు టై

**122. 19వ శతాబ్దం ప్రారంభంలో హైదరాబాద్‌లో జొరాస్ట్రియన్ ఇరానీ వలసదారులు ఏ వంటకాన్ని పరిచయం చేసారు?**

1. బిర్యాని 2. హలీమ్
3. ఖుబానీ కా మీఠా 4. ఛాయి

**123. గిరిజన ఉపప్రణాళికపై కింది ప్రకటనలను పరిగణించండి**

ఎ. గిరిజన ఉపప్రణాళిక 1974-75లో అమలులోనికి వచ్చింది.

బి. ప్రణాళిక మరియు ప్రణాళికేతరాలు విలీనమైన తర్వాత గిరిజన ఉపప్రణాళికను గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ షెడ్యూల్డ్ తెగల కాంపోనెంట్ (యస్‌టిసి) భాగంగా మార్చారు.

సి. రాష్ట్ర ప్రభుత్వాలు మొత్తం రాష్ట్ర ప్రణాళికకు సంబంధించి రాష్ట్రంలోని షెడ్యూల్ట్ తెగల జనాభా (సెన్సస్ 2011) నిష్పత్తిలో గిరిజన ఉపప్రణాళిక నిధులను కేటాయించాలి.

డి. 2018-19 ఆర్థిక సంవత్సరంలో గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖకు షెడ్యూల్డ్ తెగ కాంపొనెంట్ ప్లాన్ పర్యవేక్షణ ఇవ్వబడింది.

పై ప్రకటనలలో ఏవి సరైనవి?

1. ఎ,బి మరియు సి మాత్రమే
2. ఎ,బి మరియు డి మాత్రమే
3. ఎ,సి మరియు డి మాత్రమే
4. ఎ,బి,సి మరియు డి

**124. జతపరచుము:**

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (యస్‌డిజి లు)

లక్ష్యాలు

ఎ. సుస్థిర అభివృద్ధి లక్ష్యం

1. ప్రపంచ ప్రసూతి మరణాల నిష్పత్తిని ప్రతి 1,00,000 సజీవ జననాలకు 70 కంటే తక్కువకు తగ్గించడం

బి. సుస్థిర అభివృద్ధి లక్ష్యం

2. లైంగిక మరియు పునరుత్పత్తి ఆరోగ్య సంరక్షణ సేవలకు సార్వత్రిక ప్రాప్యతను నిర్ధారించడం.

సి. సుస్థిర అభివృద్ధి లక్ష్యం

3. అన్ని రకాల పోషకాహార లోపాలకు స్వస్తి

డి. సుస్థిర అభివృద్ధి లక్ష్యం

4. ఎయిడ్స్, క్షయ, మలేరియా మరియు నిర్లక్ష్యం చేయబడిన ఉష్ణమండల అంటువ్యాధులను అంతం చేయడం

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము

1. ఎ-2, బి-1, సి-4, డి-3
2. ఎ-3, బి-1, సి-4, డి-2
3. ఎ-3, బి-1, సి-2, డి-4
4. ఎ-3, బి-4, సి-1, డి-2

**125. ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ (ప్రొటెక్షన్ ఆఫ్ రైట్స్) యాక్ట్ 2019ప్రకారం ఈక్రిందివారిలో ఎవరు ట్రాన్స్‌జెండర్ పర్సన్ గుర్తింపు ధృవీకరణ పత్రాన్ని జారీ చేయవచ్చు?**

1. ఏరియా ఆసుపత్రి ఛీఫ్ మెడికల్ ఆఫీసర్
2. ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్
3. జిల్లా మేజిస్ట్రేట్
4. ఎన్నికైన గ్రామ సర్పంచ్ లేదా మున్సిపాలిటీ పరిధిలో ఛైర్‌పర్సన్

**126. మహిళల పని గురించి కింది ఇచ్చిన ప్రకటనలను పరిగణించండి :**

ఎ, ఓఇసిడి నివేదిక ప్రకారం, సంరక్షణ పనిలో పురుషుల కంటే మహిళలు రెండు నుండి పది రెట్లు ఎక్కువ సమయాన్ని గడుపుతారు.

బి. ఎన్‌ఎస్ఎస్ 2019 నివేదిక ప్రకారము మహిళలు వేతనం లేని గృహసేవలో 299 నిమిషాలు గడుపుతుండగా, పురుషులు 97నిమిషాలు గడుపుతున్నారు.

సి. గ్లోబల్ జెండర్ గ్యాప్ (2021) ప్రకారము భారత్‌లో కేవలం 22.3% మంది మహిళలు మాత్రమే లేబర్ మార్కెట్‌లో పాల్గొంటున్నారు.

డి. ప్రధానమంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరతా అభియాన్ గ్రామీణ ప్రాంతాలలో మహిళలు ఇంటివద్ద సంరక్షణ పనిలో ఎక్కువ సమయం గడపడానికి వీలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది.

పై ప్రకటనలలో ఏవి సరైనవి?

1. ఎ,బి మరియు సి మాత్రమే
2. ఎ,బి మరియు డి మాత్రమే
3. ఎ,సి మరియు డి మాత్రమే
4. ఎ,బి,సి మరియు డి

**127. బాల కార్మిక (నిషేధం మరియు నిర్మూలన) చట్టంను 1986లో సిఫారసు చేసింది ఎవరు?**




1. దవే కమిటి 2. కొఠారి కమిషన్
3. నర్సింహన్ కమిటి 4. గురుపాదస్వామి కమిటి

**128. మాన్యువల్ స్కావెంజర్ల ఉపాధిని నిషేధించడం మరియు వారి పునరుద్ధరణ చట్టం, 2013లోని క్లాజ్ 9 ఈ విధంగా పేర్కొంది.**

1. క్లాజ్ 5లోని నిబంధనలను ఉల్లంఘించిన వారికి రెండేళ్ళు వరకు జైలు శిక్ష లేదా రెండు లక్షల రూపాయల వరకు జరిమానా లేదా రెండూ విధించవచ్చు.
2. క్లాజ్ 6లోని నిబంధనలను ఉల్లంఘించిన వారికి రెండేళ్ళ వరకు జైలు శిక్ష లేదా రెండు లక్షల రూపాయల వరకు జరిమానా లేదా రెండూ విధించవచ్చు.
3. క్లాజ్ 7లోని నిబంధనలను ఉల్లంఘించిన వారికి రెండేళ్ళ వరకు జైలు శిక్ష లేదా రెండు లక్షల రూపాయల వరకు జరిమానా లేదా రెండూ విధించవచ్చు.
4. క్లాజ్ 8లోని నిబంధనలను ఉల్లంఘించిన వారికి రెండేళ్ళ వరకు జైలు శిక్ష లేదా రెండు లక్షల రూపాయల వరకు జరిమానా లేదా రెండూ విధించవచ్చు.

**129. ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ ఫర్ డిసేబుల్డ్ చిల్డ్రన్ (ఐఇడిసి) పథకాన్ని ఏ సంవత్సరం ప్రారంభించారు?**

1. 1970 2. 1974
3. 1984 4. 1994

**130. జెండర్ (లింగ) సమానత్వం దేనికి దోహదం చేస్తుంది?**

ఎ. శాంతియుత మరియు స్థితిస్థాపకత సమాజాలను సాధించడం

బి. సుస్థిర అభివృద్ధి సి. ఆర్థిక వృద్ధి

డి. మహిళా ఆధిపత్యం

పై వాటిలో ఏవి సరైనవి?

1. ఎ,బి మరియు సి మాత్రమే
2. ఎ,సి మరియు డి మాత్రమే
3. ఎ,బి మరియు డి మాత్రమే
4. ఎ,బి,సి మరియు డి

**131. క్రింది శ్రేణిలో తరువాత వచ్చే సంఖ్య ఏది?**

9,4.5, 13.5, 74.25, 594, ?

1. 6237 2. 5940
3. 6534 4. 6831

**132. క్రింది శ్రేణిలో తప్పిపోయిన సంఖ్యని కనుక్కోండి?**

7,8,20, ?, 292, 1485

1. 50 2. 55 3. 45 4. 69

**133. క్రింది శ్రేణిలో ఇమడని సంఖ్యని కనుక్కోండి?**

5,12,51,311, 2497, 24961

1. 51 2. 311 3. 2497 4. 24961

**134. ఒకవేళ P=+, Q=x, R=^a, S= - మరియు T= '%** యొక్కః అయితే 225Q3R15S20P67S20T160 విలువ ఎంత?

1. 45 2. 50 3. 55 4. 60

**135. ఒక నిర్దిష్ట కోడ్ భాషలో GENETICS అనే పదానికి HCQAYCJK గా కోడ్ చేస్తే, అదే భాషలో ANALYTICS యొక్క కోడ్ ఏంటి?**


1. BLDDHNPUB 2. BLDHDNPVB
3. BLDHENPUB 4. BLDDHNPVB

**136. ఒకవేళ జూన్ 15, 2023 గురువారం అయితే అక్టోబరు 24, 2028న ఏ వారం అవుతుంది?**

1. బుధవారం 2. గురువారం
3. శుక్రవారం 4. మంగళవారము

**137. క్రింది ఇచ్చిన బార్ చార్ట్‌లో ఒక కుటుంబం యొక్క నెలసరి ఖర్చులు (వేల రూపాయల్లో) ఐదు నెలలు అయిన రెండు సంవత్సరాల కాలానికి ఇవ్వబడ్డాయి. 2021, 2022 సంవత్సరాల సగటు నెలసరి ఖర్చుల మధ్య నిష్పత్తి ఎంత?**

ఒక కుటుంబం యొక్క నెలసరి ఖర్చులు




జనవరి ఫిబ్రవరి మార్చి ఏప్రిల్ మే

1. 33 : 37 2. 34 : 39
3. 32 : 37 4. 34 : 37

**138. ఒక గడియారం ప్రతి గంటకి 5 నిమిషాలు కోల్పోతుంది. ఆ గడియారంలో బుధవారం ఉదయం 8 గంటలకు సరైన సమయాన్ని చూపెట్టేలా సరిచేస్తే, మళ్ళీ ఆ గడియారం సరైన సమయాన్ని ఎప్పుడు చూపుతుంది?**

1. ఉదయం 8 గంటలు, మంగళవారం
2. సాయంత్రం 8 గంటలు, మంగళవారము
3. ఉదయం 8 గంటలు, బుధవారం
4. సాయంత్రం 8 గంటలు, బుధవారం

**139. ఒక పెద్ద ఘనానికి ఆరువైపులా రంగు వేసి, దాన్ని ఒక నిర్దిష్ట సంఖ్యలో సమానమైన చిన్న ఘనాలుగా కత్తిరించారు. ఆ చిన్న ఘనాల్లో 8 ఘనాలకు ఏ ముఖానికి కూడా రంగు వేయలేదు. రెండు ముఖాలకు మాత్రమే రంగు వేయబడ్డ చిన్న ఘనాలెన్ని?**

1. 6 2. 12
3. 18 4. 24

**140. ఒకవేళ AB39+C6B8B = 4292C అయితే A+2B+3C విలువ ఎంత? (A,B మరియు C అనే మూడు అక్షరాలు 1 నుండి 9 వరకు గల అంకెల్లో మూడు వివిధ అంకెలను సూచిస్తాయి. ఏ అంకె కూడా ఒక అక్షరం కంటే ఎక్కువ అక్షరాలను సూచించదు)**

1. 23 2. 24
3. 21 4. 22

**141. ఒక నిర్దిష్ట కోడ్ భాషలో SORT ని 2169 గా, TEST ని 5122గా, DOG ని 368గా, GOAT ని 6243గా కోడ్ చేస్తే, అదే భాషలో ROAST ని ఏ విధంగా కోడ్ చేస్తారు?**

1. 91463 2. 64829
3. 21946 4. 49623

**142. రెండు ప్రకటనలు, ఎ,బి,సి మరియు డి నే నాలుగు ముగింపులు క్రింద ఇవ్వబడ్డాయి. ప్రకటనలను జాగ్రత్తగా చదివి సాధారణంగా తెలిసిన వాస్తవాలను విస్మరించి, తార్కికంగా ఏ ముగింపులు అనుసరిస్తాయో నిర్ణయించండి.**

ప్రకటనలు :

ఏ పులి కూడా ఏనుగుకాదు

ఏనుగులు అన్నీ సింహాలు.

ముగింపులు :

ఎ. కొన్ని సింహాలు పులులు

బి. అన్ని సింహాలు పులులు.

సి. కొన్ని సింహాలు ఏనుగులు

డి. కొన్ని సింహాలు ఏనుగులు కావు.

1. ముగింపులు ఎ , బి మాత్రమే అనుసరి స్తాయి.
2. ముగింపులు ఎ,బి, సి మాత్రమే అనుసరిస్తాయి.
3. ముగింపులు సి,డి మాత్రమే అనుసరిస్తాయి.
4. ముగింపులు బి,సి మరియు డి మాత్రమే అనుసరిస్తాయి.

**143. రామ్, శ్యామ్‌ల వయస్సుల లబ్దం 240. రామ్ వయస్సు కంటే, రెండు రెట్ల శ్యామ్ వయస్సు 4 సంవత్సరాలు ఎక్కువ అయితే, శ్యామ్ వయస్సు ఎంత? (సంవత్సరాలలో)**

1. 12 2. 20 3. 24 4. 44

**144. ఎ,బి,సి,డి,ఇ మరియు ఎఫ్ అనే ప్రదేశాలు వివిధ సమూహాలు లేదా వివిధ గుర్తింపులు కలిగి ఉన్నాయి. ఏ హిల్ స్టేషన్ కాదు. బి మరియు ఇలు చారిత్రాత్మక ప్రదేశాలు కావు. డి మరియు ఎఫ్‌లు పారిశ్రామిక నగరాలు కావు. ఎ మరియు డిలు చారిత్రాత్మక ప్రదేశాలు కావు. ఏ మరియు బిలు ఒకే విధంగా ఉంటాయి. చారిత్రాత్మక ప్రదేశం కాని, హిల్ స్టేషన్ మరియు పారిశ్రామిక నగరం అయిన ప్రదేశం ఏది?**

1. బి 2. ఇ 3. ఎఫ్ 4. సి

(మిగతా 5వ పేజీలో...)



# విద్య, ఉద్యోగ సమాచారం

**జేఈఈ మెయిన్స్ 2024 నోటిఫికేషన్**

జేఈఈ మెయిన్స్ (జనవరి) 2024 నోటిఫికేషన్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) విడుదల చేసింది. ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ నవంబర్ 2 నుంచే మొదలైంది. దరఖాస్తు ప్రక్రియ నవంబర్ 30వ తేదీ వరకూ కొనసాగుతుంది. పరీక్ష కేంద్రాలకు సంబంధించిన వివరాలను వచ్చే ఏడాది జనవరి రెండో వారంలో వెల్లడిస్తారు.

**పరీక్ష తేదీలు**

జేఈఈ మెయిన్స్ (జనవరి) 2024 తొలి దశ పరీక్ష వచ్చే ఏడాది జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకూ జరుగుతుంది. పరీక్ష ఫలితాలను ఫిబ్రవరి 12వ తేదీన వెల్లడిస్తారు. రెండో విడత జేఈఈ మెయిన్స్ (ఏప్రిల్) 2024 ఏప్రిల్‌లో నిర్వహిస్తారు. తెలుగు సహా దేశ వ్యాప్తంగా ఉన్న 13 ప్రధాన భాషల్లో జేఈఈ మెయిన్స్ పరీక్ష ఉంటుంది. జేఈఈ పరీక్ష రాసేందుకు ఎలాంటి వయోపరిమితి లేదు. 2022, 2023లో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు ఎవరైనా ఈ పరీక్షలకు హాజరుకావచ్చు.

**అఖిల భారత సైనిక పాఠశాలల ప్రవేశ పరీక్ష (ఏఐఎస్ఎస్ఈఈ)-2024 నోటిఫికేషన్**

పాఠశాల స్థాయి నుంచే త్రివిధ దళాలకు అవసరమైన అధికారులను సిద్ధం చేసే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం సైనిక పాఠశాలల్లో 2024-25 విద్యాసంవత్సరానికి అఖిల భారత సైనిక పాఠశాలల ప్రవేశ పరీక్ష(ఏఐఎస్-ఎస్ఈఈ)-2024 నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నోటిఫికేషన్ కింద దేశ వ్యాప్తంగా రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని 33 సైనిక స్కూళ్లలో 6, 9వ తరగతి ప్రవేశాల కోసం సైనిక్ స్కూల్ సొసైటీ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈ ప్రవేశ పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టీఏ) నిర్వహిస్తుంది. 19 కొత్త సైనిక పాఠశాలలకు కూడా రక్షణ మంత్రిత్వ శాఖ ఈ ఏడాది ప్రవేశాలు కల్పించనుంది. ఈ పాఠశాలల్లోనూ ఆరోతరగతి ప్రవేశాలు ఏఐఎస్-ఎస్ఈఈ-2024 ద్వారా జరుగుతాయి

**అర్హతలు..**

ఆరో తరగతికి ప్రవేశం పొందే విద్యార్థుల వయసు మార్చి 31, 2024 నాటికి తప్పినిసరిగా 10 నుంచి 12 ఏళ్ల మధ్యలో ఉండాలి. బాల బాలికలు ఇరువురూ ఆరో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవచ్చు. తొమ్మిదో తరగతిలో ప్రవేశం పొందే విద్యార్థుల వయసు మార్చి 31, 2024 నాటికి 13 నుంచి 15 ఏళ్ల మధ్యలో ఉండాలి. ఎనిమిదో తరగతి ఉత్తీర్ణులైవారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. దేశ వ్యాప్తంగా 186 (దాదాపు అన్ని సైనిక స్కూళ్లు) పరీక్ష కేంద్రాలు కేటాయిస్తారు. అర్హత కలిగిన విద్యార్థులు ఆన్‌లైన్ విధానంలో డిసెంబర్



16, 2023 లోగా దరఖాస్తు చేసుకోవచ్చు. జనవరి 21, 2024న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు.

**ఎంపిక ప్రక్రియ విధానం**

అఖిల భారత సైనిక పాఠశాలల ప్రవేశ పరీక్ష (ఏఐఎస్ఎస్ఈఈ)-2024 ప్రవేశపరీక్షలో అన్ని సబ్జెక్టుల్లో కలిపి 40% మార్కులు సాధించాలి. ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన వారికి శారీరక దారుఢ్య, వైద్య పరీక్షలు నిర్వహించి తుది ఎంపిక జాబితా విడుదల చేస్తారు. ఆరో తరగతిలోకి ప్రవేశం పొందే విద్యార్థులకు 125 ప్రశ్నలకు మొత్తం 300 మార్కులకు పరీక్ష ఉంటుంది. మ్యాథమెటిక్స్ సబ్జెక్టు నుంచి 50 ప్రశ్నలు ఉంటాయి. ఒక్కో ప్రశ్నకు మూడు మార్కులు కేటాయిస్తారు. ఇంటలిజెన్స్, లాంగ్వేజ్, జనరల్ నాలెడ్జ్ సబ్జెక్టుల నుంచి 25 ప్రశ్నల చొప్పున అడుగుతారు. ఒక్కో ప్రశ్నకు రెండు మార్కులు కేటాయిస్తారు. 2.30 గంటల పాటు పరీక్ష ఉంటుంది.

తొమ్మిదో తరగతిలో చేరే విద్యార్థులకు 400 మార్కులకు పరీక్ష ఉంటుంది. మ్యాథమెటిక్స్ నుంచి 50 ప్రశ్నలు వస్తాయి. ఒక్కో ప్రశ్నకు నాలుగు మార్కులు కేటాయిస్తారు. ఇంటలిజెన్స్, ఇంగ్లిష్, జనరల్ సైన్స్, సోషల్ సైన్స్ సబ్జెక్టుల నుంచి 25 ప్రశ్నల చొప్పున మొత్ం 100 ప్రశ్నలకు ప్రశ్నాపత్రం ఉంటుంది. ఒక్కో ప్రశ్నకు రెండు మార్కులు ఉంటాయి. మూడు గంటల వ్యవధిలో పరీక్ష రాయాలి. తొమ్మిదో తరగతి విద్యార్థులు ఇంగ్లిష్ మాధ్యమంలో మాత్రమే పరీక్ష ఉంటుంది.

**దరఖాస్తు రుసుం ..** జనరల్, రక్షణ రంగంలో పనిచేస్తున్న వారి పిల్లలు, ఓబీసీ, ఎక్స్ సర్వీస్‌మెన్ పిల్లలు రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 650, ఎస్సీ/ఎస్టీలకు రూ. 500ల చొప్పున చెల్లించాలి. పూర్తి వివరాలు అధికారిక నోటిఫికేషన్ చూడండి.

**సీట్ల కేటాయింపు**

ఆరో తరగతిలో మొత్తం 5225 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో ప్రభుత్వ స్కూళ్లలో 2970, ప్రైవేటు స్కూళ్లలో 2255 సీట్లు అందుబాటులో ఉన్నాయి. తొమ్మిదో తరగతికి 697సీట్లు కేటాయించారు. ఆంధ్రప్రదేశ్‌లో కోరుకొండ (విజయనగరం జిల్లా), కలికిరి (చిత్తూరు జిల్లా), కృష్ణపట్నం (ఎస్పీఎస్సార్ నెల్లూరు)లో సైనిక పాఠశాలలు ఉన్నాయి.

**తెలంగాణ లాసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల..**

లాసెట్ కౌన్సెలింగ్ ప్రక్రియకు సంబంధించిన షెడ్యూల్ విడుదల చేసింది. నవంబర్ 14 నుంచి ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం కోర్సుల్లో సీట్ల భర్తీకి కౌన్సెలింగ్ ప్రారంభం కానున్నట్లు పేర్కొంది. ఇతర వివరాలు అధికారిక షెడ్యూల్ నోటిఫికేషన్‌లో చెక్ చేసుకోవచ్చు.

**నీట్ పీజీ ప్రవేశ 2024 పరీక్ష మార్చి 3న**

నీట్ పీజీ, నీట్ ఎండీఎస్-2024 ప్రవేశ పరీక్షల తాత్కాలిక తేదీలను మెడికల్ సర్వీసెస్ జాతీయ పరీక్షల బోర్డు తాజాగా ప్రకటించింది. నీట్ పీజీ పరీక్ష 2024 మార్చి 3వ తేదీన జరగనున్నట్లు వెల్లడించింది. నీట్ ఎండీఎస్ పరీక్ష ఫిబ్రవరి 9వ తేదీన జరగనుంది.

**ఏపీలో సమ్మెటివ్ 1 పరీక్షల షెడ్యూల్ మార్పు**

నవంబరు 14 నుంచి నిర్వహించాల్సిన సమ్మెటివ్-1 పరీక్షలను నవంబర్ 24 కు వాయిదా వేసింది. నవంబర్ 24, 25 తేదీల్లో పదోతరగతి కాంపోజిట్ తెలుగు పరీక్షలు జరగనున్నాయి. అన్ని తరగతులవారికి నవంబర్ 28 నుంచి పరీక్షలు ప్రారంభమవుతాయని పేర్కొంది.

**పదో తరగతి పరీక్షల ఫీజు గడువు పొడిగింపు**

ఏపీ పదోతరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు గడువును పొడిగిస్తూ ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుడు దేవానందరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా నవంబరు 20వ తేదీ వరకు ఫీజు చెల్లించేందుకు అవకాశం కల్పించారు. వరుసగా రూ. 50, రూ. 200, రూ. 500 అపరాధ రుసుముతో డిసెంబరు 5 వరకు ఫీజు చెల్లించవచ్చు.

**మహిళా శిశు సంక్షేమ శాఖలో ఉద్యోగాల భర్తీ**

ఆంధ్రప్రదేశ్ మహిళా శిశు సంక్షేమ శాఖలో ఒప్పంద ప్రాతిపదికన వివిధ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదలయ్యాయి. అర్హులైన అభ్యర్థుల నుంచి ఆయా జిల్లాల్లోని మహిళా శిశు సంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయాలు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాయి. ఈ నోటిఫికేషన్ల కింద జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్, ప్రొటెక్షన్ ఆఫీసర్, లీగల్ కమ్ ప్రొబేషన్ అధికారి, నర్సు, డాక్టర్, ఆయా, చౌకీదార్, స్టోర్ కీపర్‌కమ్ అకౌంటెంట్, వంటి తదితర పోస్టులు భర్తీ చేయనున్నారు. వయోపరిమితి 42 ఏళ్లు మించకూడా ఉండాలి. నింపిన దరఖాస్తులను ఆయా జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయం చిరునామాకు పోస్టు ద్వారా పంపించాలి.

**సెంట్రల్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ నోటిఫికేషన్**

సెంట్రల్ ఎలిజిబిలిటీ టెస్ట్(సీటెట్)- జనవరి 2024 నోటిఫికేషన్‌ను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎసఈ) విడుదల చేసింది. ఉపాధ్యాయ వృత్తిని కెరీర్‌గా ఎంచుకునే వారి కోసం ఏటా రెండు సార్లు ఈ పరీక్షను నిర్వహిస్తారు. ఈ టెస్ట్ స్కోరును కేంద్ర ప్రభుత్వం పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయ నియామకాల్లో పరిగణనలోకి తీసుకుంటారు. పరీక్షలో రెండు పేపర్లు ఉంటాయి. మొదటి పేపర్ ఒకటి నుంచి ఐదు తరగతులకు బోధించాలనుకునే వారి కోసం, రెండో పేపర్‌ను ఆరు నుంచి తొమ్మిది తరగతుల వరకు బోధించాలనుకునే వారి కోసం నిర్వహిస్తారు. సీటెట్ స్కోరు లైఫ్ లాంగ్ వ్యాలిడిటీ కలిగి ఉంటుంది.

**అర్హతలు**

**పేపర్-1:** 50 శాతం మార్కులతో పన్నెండో తరగతితో పాటు ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌లో రెండేళ్ల డిప్లొమా (డీఈఎల్ఈడీ)/డిప్లొమా ఇన్ ఎడ్యుకేషన్(ప్రత్యేక విద్య) లేదా డిగ్రీ, బీఈడీ ఉత్తీర్ణులై ఉండాలి.

**పేపర్-2:** 50 శాతం మార్కులతో బ్యాచిలర్ డిగ్రీతో పాటు డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్/బ్యాచిలర్ ఇన్ ఎడ్యుకేషన్ (బీఈడీ)/బీఈడీ(ప్రత్యేక విద్య) లేదా సీనియర్ సెకండరీతో పాటు నాలుగేళ్ల బ్యాచిలర్ ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(బీఈఎల్ఈడీ)/బీఎస్సీఈడీ/ బీఏఈడీ ఉత్తీర్ణులై ఉండాలి.

**దరఖాస్తు రుసుము:** జనరల్/ఓబీసీ కేటగిరీలకు రూ. 1000(పేపర్ 1 లేదా 2 మాత్రమే), రూ. 1200 (పేపర్ 1, 2 రెండూ)బీ ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులకు రూ. 500 (పేపర్ 1 లేదా 2 మాత్రమే), రూ. 600(పేపర్ 1, 2 రెండూ).

**తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** గుంటూరు, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్, వరంగల్.

**ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** నవంబరు 23

**కంప్యూటర్ ఆధారిత పరీక్ష:** 2024 జనవరి 21

వెబ్‌సైట్: https://ctet.nic.in

# ఎస్ఎస్‌సీ ఎగ్జామ్ క్యాలెండర్ 2024

కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలు, విభాగాల్లో ఉద్యోగఖాళీల భర్తీకి సంబంధించిన పరీక్షల క్యాలెండర్‌ను 2024-25 సంవత్సరానికి స్టాఫ్‌సెలక్షన్ కమిషన్ విడుదల చేసింది.

**గ్రేడ్-సి స్టెనోగ్రాఫర్**
నోటిఫికేషన్: 05.01.2024
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం: 05.01.2024
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది: 25.01.2024
పేపర్-1 (సీబీఈ) పరీక్ష తేది: ఏప్రిల్-మే, 2024

**జేఎస్ఏ/ఎల్డీసీ గ్రేడ్**
నోటిఫికేషన్: 12.01.2024
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం: 12.01.2024
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది: 01.02.2024
పేపర్-1 (సీబీఈ) పరీక్ష తేది: ఏప్రిల్-మే, 2024

**ఎస్ఎస్ఏ/ఎల్డీసీ గ్రేడ్**
నోటిఫికేషన్: 19.01.2024
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం: 19.01.2024
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది: 08.02.2024
పేపర్-1 (సీబీఈ) పరీక్ష తేది: ఏప్రిల్-మే, 2024

**సెలక్షన్ పోస్ట్ ఎగ్జామినేషన్. ఫేజ్-XII, 2024**
నోటిఫికేషన్: 01.02.2024
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం: 01.02.2024
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది: 28.02.2024
పేపర్-1 (సీబీఈ) పరీక్ష తేది: ఏప్రిల్-మే, 2024

**సబ్-ఇన్‌స్పెక్టర్ ఇన్ ఢిల్లీ పోలీస్ అండ్ సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ ఎగ్జామినేషన్-2024**
నోటిఫికేషన్: 15.02.2024
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం: 15.02.2024
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది: 14.03.2024
టైర్-1 (సీబీఈ) పరీక్ష తేది: ఏప్రిల్-మే, 2024

**జూనియర్ ఇంజినీర్ (సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, క్వాంటిటీ సర్వేయింగ్, కాంట్రాక్ట్స్)- ఎగ్జామినేషన్-2024**
నోటిఫికేషన్: 29.02.2024
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం: 29.02.2024
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది: 29.03.2024
పేపర్-1 (సీబీఈ) పరీక్ష తేది: మే-జూన్, 2024

**కంబైన్డ్‌హయ్యర్ సెకండరీ (10+2) లెవల్ ఎగ్జామినేషన్-2024**
నోటిఫికేషన్: 02.04.2024.
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం: 02.04.2024.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది: 01.05.2024.
టైర్-1 (సీబీఈ) పరీక్ష తేది: జూన్-జులై, 2024

**మల్టీటాస్కింగ్ స్టాఫ్ (నాన్ టెక్నికల్), అండ్ హవాల్దార్ ఎగ్జామినేషన్-2024**
నోటిఫికేషన్: 07.05.2024.
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం: 07.05.2024.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది: 06.06.2024.
టైర్-1 (సీబీఈ) పరీక్ష తేది: జులై-ఆగస్టు, 2024

**కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్ ఎగ్జామినేషన్- 2024**
నోటిఫికేషన్: 11.06.2024.
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం: 11.06.2024.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది: 10.07.2024.
టైర్-1(సీబీఈ) పరీక్షతేది: సెప్టెంబరు-అక్టోబరు, 2024

**స్టెనోగ్రాఫర్ గ్రేడ్-సి, డి ఎగ్జామినేషన్, 2024**
నోటిఫికేషన్: 16.06.2024.
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం: 16.06.2024.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది: 14.08.2024.
రాతపరీక్ష(సీబీఈ) పరీక్షతేది:అక్టోబరు-నవంబరు, 2024

**జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్, జూనియర్ ట్రాన్స్‌లేటర్, సీనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్ ఎగ్జామినేషన్- 2024**
నోటిఫికేషన్: 23.06.2024.
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం: 23.06.2024.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది: 21.08.2024.
పేపర్-1(సీబీఈ)పరీక్షతేది:అక్టోబరు- నవంబరు, 2024

**కానిస్టేబుల్ (గ్రౌండ్ డ్యూటీ) ఇన్ సీఏపీఎఫ్, ఎన్ఐఏ, ఎస్ఎస్ఎఫ్, రైఫిల్‌మ్యాన్ ఇన్‌అస్సాంరైఫిల్స్ ఎగ్జామినేషన్-2025**
నోటిఫికేషన్: 27.08.2024.
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం: 27.08.2024.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది: 27.09.2024.
రాతపరీక్ష(సీబీఈ)పరీక్షతేది: డిసెంబరు 2024-జనవరి 2025

# General English for All Competitive Exams

# ESSAY WRITING

**INSTRUCTIONS :**

1. We should not use subheadings.
2. We should not write pointwise.
3. We should not use boxes, tables & diagrams.
4. We should not underline anywhere.
5. We should not use sketches.
6. We should not criticise or praise government & its Policies.
7. The matter should be clear, direct and easy to understand.
8. The matter should be subdivided into number of paragraphs and each paragraph should tell a sub-topic of the main theme.
9. Every ending point of a paragraph should indicates about the next paragraph.
10. "Do you accept Telangana getting statehood? or refust it?" for this type of essays we should write in a balanced way. Its better to indicate the reasons.

## 1. TERRORISM

Terrorism has now become a global phenomenon. People all over the world are affected by this to some extent or other. Even nations are resorting to terrorism for political ends. Humanity is suffering great losses because of terrorist activities.

Very often the causes of terrorism are ignoble. Terrorism is the use of violence by individuals or groups to achieve their personal or political ends. Some persons in society have a grievance against the government. When those grievances are not redressed they resort to violence as a token of their frustration. There are people who feel that their rights and priviliges are not honoured in society. They think that they are being suppressed and in sheer madness they resort to acts of vengeance. Rarely terrorists seek to bring about social and political changes.

Terrorism is not a new thing to the people of the world. Many nations resorted to terrorism to achieve independence. Even in our country great men like Aravinda and Bhagat Singh took to terrorism against the British. After independence many terrorist groups came up. For one reason or other they under took violent activities. In Punjab thousands of innocent people were gunned down by terrorists. In Kashmir pundits had to flee their homes because of terrorist activities against them. In Assam the ULFA is creating havoc. Almost every state in our country is experiencing the evils of terrorism. I most cases the demands of the terrorists are unjust.

Added to this there is what can be called state terrorism. Some nations want to destabilise the political set up in other countries. They train young people in terrorist activities and plant them in the target countries. The ISI of Pakistan sends into India hardcore terrorists. The Mumbai explosions are an example of ISI activities in India. In Kashmir misled terrorists are making public life miserable. The L.T.T.E. is another terrorist group that has struck terror in Sri Lanka. Sri Rajiv Gandhi fell a victim to their terrorism.

Terrorists are not born but they are made. In many cases frustrated young men and women become terrorists. They are trapped by vested interests and are used to serve their ends. They are given training in the use of arms. Sophisticated weapons are given to them. Very soon taking innocent lives becomes a pastime for them. Huge amounts of money are spent over the terrorists.

Religious fundamentalism often results in the birth of terrorism. Bin Laden is an example of this. He sponsors terrorist activities in many countries. Terrorism takes different shapes. Terrorists plan large explosions in crowded places. Banks are looted. Planes are hijacked, kidnapping is a normal activity for terrorists. Naxalism is also a form of terrorism. At present the whole world is in the vicious clutches of terrorism. This evil should be fought tooth and nail. Otherwise the survival of peace and law and order will be stake.

## 2. NATIONAL INTEGRATION

People living in a country are called a nation. Their living together without differences is national integration. This idea is not new to India. Inspite of her amazing diversity she has maintained unity and her people remain one.

Ours is a big country with nearly 102 crores of people. This is a land of great diversity. India attracts people from many countries. People of different races, civilizations and faiths came here and became a part of the nation. They have been living in harmony. This is a characteristic feature of our culture. The seeds of national integration lie in this. During the British rule there was a threat to this idea of integration. The then rulers adopted a divide - and - rule policy. Muslims and Hindus began to distrust each other. Even at the time of independence there were about 500 independent states. The credit for integrating these stat es with the Indian union goes to Sardar Patel. Without his efforts India would have been fragmented. He was the architect of India's political unity.

In spite of political unity there are divisive forces at work. These are the forces that work in the name of caste, creed and religion. From time to time they create lawlessness and large scale violence. Some foreign elements add fuel to this fire. They want to weaken India. The nation should defeat all their efforts.

Caste and religion arethe two major factors that pose a threat to integration. Great leaders like the Mahatma preached peaceful co-existence and tolerance. But the present day Indian society shows that their dreams have not been fully realised. We should all strive to eradicate the ugly practices like un-touchability and religious intolerance. Only then we can make India really great. All sections of society should be made to realize that all Indians are one.

Since independence many efforts have been made to impress the idea of national integration upon the minds of the people. Young students are taught the need for communal harmony. Ideas of disintigration should be cursed. Separatist tendencies shuld be firmly checked. The idea of social equality should be propagated. Only when we rise above these narrow minded ideas we can make the nation great. National integration is the need of the hour. We should preserve it at all costs.

## 4. FORESTS AND THEIR USES

Forests are God-given gifts to mankind. Nature's bounty is revealed in them. They help man in more than one way. It is the bounden duly of every man to grow and protect forests.

Largegroups of trees spreading over vast areas are called forests. These grow where rains are plenty. There are different kinds of forests. Large forests grow even on mountains of high altitudes. Forests occupy a considerable part of the earth. They protect the environment and provide livelihood to many. Forests reveal Nature's beauty. They are the home of many kinds of animals. It is a well know fact that forest obstructs clouds and help rainfall.

They consume carbon-dioxide and release oxygen with is essential for human life. Forests prevent atomspheric pollution. A large variety of trees grow in the forests. The wood from these is very valuable. Man depends on the forests for a number of other things. He gets spices, firewood and many other commercial products from the forests. Many tribals depend on the forests for their livilihood. They sell the forest produce and live. A number of herbs and medicinal plants grow in the forests. Wood required for buildings and furniture is got from many forests.

Forests prevent erosion of soil. They also prevent floods and protect residential areas from inundation. With the passage of time, trees in the forest fall and ultimately get converted into coal. Many wild animals inabit the forests. We get honey from forests. Raw materials useful in dyeing industry are got from the trees in forests.

Nowadays forests are being destroyed on a large scale. Deforestation leads to a shift in ecological balance. Population explosion is the cause for this. Forests are being converted into residential areas. Many trees of great value are felled by selfish people. Large quantities of wood are smuggled out of the forests.

Of late people are realising the importance of forests. Social workers like Sundarlal Bahuguna started the Chipko Movement. Social forests are being developed. The government has declared some forests as reserved. With this growing awareness forests will flowish.


The Department of forest are trying to protect the forests. But the forest personnel are often violently attacked and forest wealth is robbed. This has to be checked at all costs. Otherwise it will be a great loss to the nation's economy.





**KVR Sir,** Director,
**KVR English Academy**
**Dilsukh Nagar,**
**Hyd -9391057113**


(3వ పేజీ తరువాయి...)

**145.** క్రింది ఇచ్చిన పటాన్ని ఒక బాక్స్‌గా మలచారు. పటాన్ని మలిచినపుడు తయారయ్యే సరైన బాక్స్‌ని గుర్తించండి.




1 


2. 


3 


4. 


**146.** క్రింది శ్రేణిలో తప్పిపోయిన పదాన్ని కనుక్కోండి

**2, 4, 6, 16, 32, 64, 128, 256**

1. 4 2. 6 3. 64 4. 128

**147.** ఒక వ్యక్తి, ఒక ఫోటోలో ఉన్నబాలున్ని చూపిస్తూ, ఈ విధంగా చెప్పెను. ఈ ఫోటోలో ఉన్న బాలుడు, నా సోదరుని తండ్రి యొక్క కూతురి యొక్క కొడుకు. ఆ వ్యక్తి ఫోటోలో ఉన్న బాలుడికి ఏమవుతాడు?

1. తండ్రి 2. సోదరుడు
3. మేనమామ 4. తాత

**148.** రాము తన కొడుకు అయిన రాఘవతో ఈ విధంగా చెప్పెను. నువ్వు పుట్టినపుడు నావయస్సు నీ ప్రస్తుత వయస్సులో సగము. రాము యొక్క ప్రస్తుత వయస్సు **60** సంవత్సరాలు అయితే రాఘవ పుట్టినపుడు రాము వయస్సు ఎంత? (సంవత్సరాలలో)

1. 20 2. 22
3. 25 4. 19

**149.** ఒక వేళ 25#5=5, 10@2=20, 5&3=8 మరియు 10$6=4 అయితే క్రింది దాని విలువ ఎంత?

20$6@1& (20#10)

1. 20 2. 18
3. 16 4. 22

**150.** క్రింది శ్రేణిలో అన్ని రెండు అంకెల సంఖ్యల మొత్తం ఎంత?

1,8,15,22, .......

1. 750 2. 759
3. 741 4. 742

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 121. 1 | 122. 4 | 123. 3 | 124. 2 |
| 125. 3 | 126. 1 | 127. 4 | 128. – |
| 129. 2 | 130. 1 | 131. 1 | 132. 4 |
| 133. 3 | 134. 4 | 135. – | 136. 4 |
| 137. 2 | 138. 1 | 139. 4 | 140. 1 |
| 141. 3 | 142. 3 | 143. 1 | 144. 2 |
| 145. 4 | 146. 2 | 147. 3 | 148. 1 |
| 149. 3 | 150. 3 | | |

సూర్య


# భూగోళశాస్త్రం

## APPSC, TSPSC
## గ్రూప్-1, 2, జె.ఎల్., డి.ఎల్., నెట్, స్లెట్

# రైల్వే రవాణా

**1. దేశంలో మొదటి రైల్వే జోన్ ఏది?**
1. ఉత్తర రైల్వే మండలం
2. దక్షిణ రైల్వే మండలం
3. తూర్పు రైల్వే మండలం
4. పశ్చిమ రైల్వే మండలం

**2. కొంకణ్ రైల్వే ప్రాజెక్టులోని భాగస్వామ్య రాష్ట్రాలు ఏవి?**
1. మహారాష్ట్ర, గోవా, కర్ణాటక, కేరళ
2. గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక
3. కర్ణాటక, కేరళ, గోవా, తమిళనాడు
4. మహారాష్ట్ర, గోవా, కర్ణాటక, తమిళనాడు

**3. భారతదేశంలో అత్యంత ఎత్తు మీద ఉన్న రైల్వే స్టేషన్ ఏది?**
1. ఊటీ – నీలగిరి మౌంటెన్ రైల్వే
2. సిమ్లా – సిమ్లా మౌంటెన్ రైల్వే
3. ఘుమ్ – డార్జిలింగ్ హిమాలయన్ రైల్వే
4. కూనూర్ – కాంగా వ్యాలీ మౌంటెన్ రైల్వే

**4. ఈ క్రింది వానిలో సూపర్ ఫాస్ట్ రైలు కానిది ఏది?**
1. దక్కన్ క్వీన్ 2. సర్వోదయ ఎక్స్‌ప్రెస్
3. కోణార్క్ ఎక్స్‌ప్రెస్ 4. శాతవాహన ఎక్స్‌ప్రెస్

**5. క్రింది వాటిలో సరికానిది ఏది?**
1. దేశంలో అతిపెద్ద రైల్వే జోన్ – మధ్యరైల్వే జోన్
2. దేశంలో అత్యధిక రైల్వే జోన్స్ ఉన్న రాష్ట్రం – పశ్చిమబెంగాల్
3. దేశంలో మొదటి రైల్వే జోన్ – దక్షిణ రైల్వే జోన్
4. దేశంలో అత్యధిక రైల్వే లైన్ ఉన్న రాష్ట్రం – ఉత్తరప్రదేశ్

**6. క్రింది వానిని జతపరుచుము**

| రైల్వే గేజ్‌లు | పట్టాల మధ్యదూరం |
|---|---|
| 1. బ్రాడ్‌గేజ్ | ఎ. 0.61 మీటర్లు |
| 2. మీటర్ గేజ్ | బి. 1.00 మీటర్లు |
| 3. నారో గేజ్ | సి. 1.45 మీటర్లు |
| 4. స్టాండర్డ్ గేజ్ | డి. 1.67 మీటర్లు |

1. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
2. 1–డి, 2–బి, 3–ఎ, 4–సి
3. 1–సి, 2–బి, 3–ఎ, 4–డి
4. 1–డి, 2–సి, 3–బి, 4–ఎ

**7. సంఝౌతా ఎక్స్‌ప్రెస్ ఢిల్లీ నుండి పాకిస్తాన్‌లోకి ఏ నగరాన్ని కలుపుతుంది?**
1. కరాచి 2. ఇస్లామాబాద్
3. క్వెట్టా 4. లాహెూర్

**8. ప్రతిపాదన (ఎ) : ప్రపంచంలో పెద్ద సంఖ్యలో ఎక్కువమంది ఉద్యోగులను కలిగి ఉన్న సంస్థలలో భారతీయ రైల్వేలు రెండవ స్థానంలో ఉంది.**
**కారణం (ఆర్) : దేశంలో అతిపెద్ద ప్రభుత్వరంగ సంస్థ రైల్వే.**
1. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఆర్), (ఏ)కు సరైన వివరణ
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే, కాని (ఆర్), (ఏ)కు సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజం కాని (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు కాని (ఆర్) నిజం.

**9. వజ్ర చతుర్భుజంలో ఏ నగరాలను కలుపుతూ హైస్పీడ్ రైళ్ళతో భారతీయ రైల్వే సన్నద్ధమౌతోంది?**
1. లక్నో, కోల్‌కత్తా, చెన్నై, ముంబై
2. ఢిల్లీ, వారణాసి, బెంగుళూరు, ముంబై
3. ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్‌కత్తా
4. ఢిల్లీ, ఆగ్రా, మైసూర్, చెన్నై

**10. పీర్ పంజాబ్ రైల్వే సొరంగం ఏ రాష్ట్రంలో ఉన్నది?**
1. సిక్కిం 2. జమ్ముకాశ్మీర్
3. ఉత్తరాఖండ్ 4. హిమాచల్‌ప్రదేశ్

**11. క్రింది వానిలో సరైన అంశాలను ఎంచుకొనుము**
ఎ. కొంకణ్ రైల్వే ప్రాజెక్ట్ 1998 జనవరి 26న ఏర్పాటు చేసారు.
బి. కొంకణ్ రైల్వేలో ఉపయోగించిన టెక్నిక్ లేదా సాంకేతికత ఆర్ఓఆర్ఓ (రోల్ ఆన్–రోల్ ఆఫ్)
సి. కొంకణ్ రైల్వే మార్గం 3 రాష్ట్రాల గుండానే పోతుంది.
డి. కొంకణ్ ప్రాజెక్టు ప్రధాన కార్యాలయం నవీ ముంబాయి (సిబిడి బేలాపూర్/ కాయత్తర్)
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి


**12. క్రింది వానిని జతపరుచుము**

| రైల్వే | జోన్స్ |
|---|---|
| 1. ఉత్తర మధ్య రైల్వే | ఎ. సికింద్రాబాద్ |
| 2. దక్షిణ మధ్య రైల్వే | బి. హాజీపూర్ |
| 3. తూర్పు మధ్య రైల్వే | సి. అలహాబాద్ |
| 4. పశ్చిమ మధ్య రైల్వే | డి. జబల్‌పూర్ |

1. 1–సి, 2–ఎ, 3–బి, 4–డి
2. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
3. 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
4. 1–సి, 2–డి, 3–బి, 4–ఎ

**13. భారతీయ రైల్వే వ్యవస్థకు సంబంధించిన రీసర్చ్ డెవలప్‌మెంట్ 4 స్టాండర్డ్ ఆర్గనైజేషన్ ఎక్కడ కలదు?**
1. ముంబాయి 2. ఢిల్లీ
3. లక్నో 4. అలహాబాద్

**14. క్రింది వానిలో సరికాని జతను పరిశీలింపుము**
ఎ. గీతాంజలి ఎక్స్‌ప్రెస్ – బొంబాయి–హౌరా
బి. చేతక్ ఎక్స్‌ప్రెస్ – ఢిల్లీ–కోల్‌కత్తా
సి. బంధన్ ఎక్స్‌ప్రెస్ – కోల్‌కత్తా–ఖుల్నా



డి. పెరల్ సిటీ ఎక్స్‌ప్రెస్ – చెన్నై–కన్యాకుమారి
1. ఎ మరియు బి 2. బి మరియు డి
3. ఎ మరియు సి 4. సి మరియు డి

**15. పొడవైన రైలుమార్గాలు గల రాష్ట్రాలు వరుసక్రమంలో**
1. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, గుజరాత్
2. రాజస్థాన్, గుజరాత్, తమిళనాడు, మహారాష్ట్ర
3. మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్
4. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్

**16. క్రింది వాటిలో సరైన దానిని గుర్తించుము**
ఎ. భారత్‌లో రైల్వే రవాణా మొదటిసారిగా 1853 సం.లో ముంబై నుండి థానే వరకు ప్రారంభమైనది.
బి. ఇది లార్డ్ డల్హౌసీ గవర్నర్ జనరల్‌గా ఉన్నపుడు ప్రారంభమైనది.
సి. మొదటి రైల్వే ప్రయాణం ఒక గంట 40 ని.లు ప్రయాణం చేసారు.
డి. రైల్వే నెట్‌వర్క్‌లో భారత్ 4వ స్థానంలో ఉంది.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**17. క్రింది వాటిని జతపరుచుము**

| రైల్వే | జోన్స్ |
|---|---|
| 1. దక్షిణ రైల్వే | ఎ. చెన్నై |
| 2. ఉత్తర రైల్వే | బి. ఢిల్లీ |
| 3. తూర్పు రైల్వే | సి. ముంబాయి |
| 4. పశ్చిమ రైల్వే | డి. కోల్‌కత్తా |

1. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
2. 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3. 1–ఎ, 2–బి, 3–డి, 4–సి
4. 1–సి, 2–డి, 3–ఎ, 4–బి

**18. నాలుగు కంటే ఎక్కువ డివిజన్లను కలిగి ఉన్న రైల్వే జోన్ ఈ క్రింది వానిలో ఏది?**
1. తూర్పు రైల్వే
2. నార్త్ ఈస్టర్న్ ఫ్రాంటియర్ రైల్వే
3. వాయువ్య రైల్వే 4. ఆగ్నేయ రైల్వే

**19. ఈశాన్య రాష్ట్రాలలో రైల్వేల అభివృద్ధి జరగక పోవటానికి గల కారణం**
ఎ. అల్ప జనసాంద్రత
బి. అల్ప ఆర్థిక వ్యవస్థ
సి. విసిరివేయబడి ఉన్న మానవ నివాసాలు
డి. ఎగుడుదిగుడు స్థలాకృతులు

**20. ఏ కమిటి సూచన ప్రకారము రైల్వే బడ్జెట్‌ను 2017 సం.లో సాధారణ బడ్జెట్‌లో కలిపారు?**
1. బిబేక్ దేబ్రాయ్ కమిటి
2. సింహాచలం కమిటి
3. రంగరాజన్ కమిటి
4. నరసింహన్ కమిటి

**21. యునెస్కో వారసత్వ జాబితాలో చోటు దక్కించుకున్న భారత రైల్వేలు**
ఎ. డార్జిలింగ్ హిమాలయన్ రైల్వే
బి. చత్రపతి శివాజీ టర్మినల్
సి. కల్క సిమ్లా రైల్వే డి. గౌహతి రైల్వే

22. క్రింది ఏ రాష్ట్రములో ఎటువంటి రైల్వే ప్రధాన కార్యాలయం లేదు
1. ఛత్తీస్‌ఘడ్ 2. ఒడిస్సా
3. బీహార్ 4. జార్ఖండ్

**23. బుద్దిస్ట్ సర్క్యూట్ స్పెషల్ ట్రెయిన్ (మహాపరినిర్వాణ్ ఎక్స్‌ప్రెస్)కి సంబంధించిన సరైన అంశాలను ఎంచుకొనుము?**
ఎ. 8 రోజుల పాటు సాగే పర్యాటక యాత్ర బి . నేపాల్‌లో లుంబిని వరకు ఈ యాత్ర కొనసాగుతుంది.
సి. బుద్ధునికి సంబంధించిన ముఖ్యమైన ప్రదేశాలను సందర్శించడానికి రూపొందించారు.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ మరియు సి

**24. క్రింది వానిని జతపరుచుము**

| రైల్వేలు | రకాలు |
|---|---|
| 1. వేగవంతమైన రైలు | ఎ. ప్యాలెస్ ఆన్ వీల్స్ |
| 2. అధిక దూరం ప్రయాణించే రైలు | బి. డార్జిలింగ్ హిమాలయన్ రైల్వే |
| 3. టాయ్ ట్రైన్ | సి. వివేక్ |
| 4. అత్యంత విలాసవంతమైన రైలు | డి. వందే భారత్ |

1. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
2. 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3. 1–సి, 2–డి, 3–ఎ, 4–బి
4. 1–బి, 2–డి, 3–సి, 4–ఎ

**25. దేశంలో ఇటీవల ప్రకటించబడిన రైల్వే జోన్ ఏది మరియు ఏ రాష్ట్రంలో ఉంది?**
1. దక్షిణ కోస్తా రైల్వే – ఆంధ్రప్రదేశ్
2. దక్షిణ మధ్య కోస్తా రైల్వే – తెలంగాణా
3. దక్షిణ తీర కోస్తా రైల్వే – తమిళనాడు
4. ఆగ్నేయ మధ్య రైల్వే – ఒడిస్సా

**26. ప్రతిపాదన (ఎ) – యూనీగేజ్ ప్రాజెక్ట్ 1991 ఏర్పాటు అయినది.**
**కారణం (ఆర్) – దేశంలోని అన్ని నారోగేజ్, మీటర్ గేజ్ మార్గాలను బ్రాడ్‌గేజ్ ట్రాక్‌గా మార్చడం ఈ ప్రాజెక్టు ఉద్దేశం.**
1. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఏ)కి, (ఆర్) సరైన వివరణ కాదు.
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే, (ఏ)కి (ఆర్) సరైన వివరణ.
3. (ఎ) నిజం కాని (ఆర్) నిజమైనది కాదు..
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజం.

**27. భారతీయ రైల్వేలో మొదటి మహిళ పైలెట్ (ట్రెయిన్ డ్రైవర్)గా చేసింది ఎవరు?**
1. భూమి ఖురానా 2. ఫాతిమా బీవి
3. సురేఖ శంకర్ యాదవ్ 4. ఫాతిమా బీవి

**28. భారతీయ రైల్వేని ఎపుడు జాతీయం చేసారు?**
1. 1950 2. 1952 3. 1954 4 . 1951

**29. క్రింది వాటిని జతపరుచుము**

| | |
|---|---|
| 1. రైల్వే చక్రాలు–ఇరుసులు | ఎ. ఎలహంక |
| 2. డీజిల్ ఇంజన్‌ల విడిభాగాలు | బి. పాటియాల |
| 3. త్రీటైర్ ఎ.సి. కోచ్‌లు | సి. శ్రీపెరంబూర్ |
| 4. ప్యాసింజర్ కోచ్‌లు | డి. రాయ్‌బరేలి |

1. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
2. 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3. 1–సి, 2–ఎ, 3–డి, 4–బి
4. 1–బి, 2–సి, 3–డి, 4–ఎ

**30. క్రింది వానిలో సరికాని అంశాన్ని ఎంచుకొనుము**
1. చిన్న పేరు ఉన్న రైల్వే స్టేషన్ – ఇబ్ (ఒడిసా)
2. పెద్ద పేరు ఉన్న రైల్వేస్టేషన్ – పరచ్చి తలైవార్ డా. ఎమ్.జి. రామచంద్రన్ సెంట్రల్ రైల్వే స్టేషన్
3. ప్రపంచంలో అతి ఎతైన రైల్వే బ్రిడ్జ్ – జయప్రకాశ్ నారాయణ్ సేతు
4. భారత్‌లో మొదటి పొడవైన రైలు కమ్ రోడ్డు బ్రిడ్జ్ – బోగిబీల్ బ్రిడ్జ్

**31. బంధన్ ఎక్స్‌ప్రెస్ పైన సరైన అంశాలను ఎంచుకొనుము**
ఎ. దీనిని 2017, అక్టోబరు 9న ప్రారంభించారు.
బి. ఇది కలకత్తా నుండి ఖుల్నా వరకు ప్రయాణిస్తుంది.
సి. ఇది 172 కి.మీ. పొడవునా ప్రయాణిస్తుంది.
డి. ఇది ప్రతి గురువారం మాత్రమే ప్రయాణిస్తుంది.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి, డి

**32. క్రింది వాటిని జతపరుచుము**

| | |
|---|---|
| 1. రైల్వే బోర్డు | ఎ. 1905 |
| 2. రైల్వే బడ్జెట్ | బి. 1924 |
| 3. మొదటి ఎలక్ట్రిక్ రైలు | సి. 1929 |
| 4. మొదటి భూగర్భ రైలు | డి. 1984 |

1. 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
2. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
3. 1–సి, 2–ఎ, 3–బి, 4–డి
4. 1–డి, 2–బి, 3–సి, 4–ఎ

**33. భారత రైల్వే మస్కట్ గురించి సరైన దానిని గుర్తించుము**
ఎ. బోల్ దిగార్డ్
బి. లాంతరు పట్టుకున్న ఏనుగు పిల్ల
సి. 18 నక్షత్రాలు–18 జోన్‌లు సూచిస్తాయి
1. ఎ మాత్రమే 2. బి మాత్రమే
3. ఎ మరియు బి 4. ఎ,బి, సి

**34. దేశంలోని నడిచే ప్రయివేటు రైళ్ళు క్రింది వానిలో గుర్తించుము**
1. తేజస్–కాశీమహాకాల్
2. హిమాసాగర్–కోల్‌కత్తా
3. నవయుగ–చేతక్
4. హౌరా–అమృత్‌సర్

**జవాబులు :**
1)2, 2)1, 3)3, 4)4, 5)1, 6)2, 7)4, 8)1, 9)3, 10)2, 11)4, 12)1, 13)3, 14)2, 15)1, 16)4, 17)3, 18)2, 19)4, 20)1, 21)3, 22)4, 23)3, 24)2, 25)1, 26)2, 27)3, 28)4, 29)1, 30)3. 31)4, 32)2, 33)4, 34)1



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్

# ఎకానమి

## APPSC, TSPSC గ్రూప్-1, 2 JL, DL

(గత వారం తరువాయి...)

**3వ ప్రణాళిక-అపజయాలు :**

1. జాతీయాదాయాన్ని 30% మరియు వ్యవసాయోత్పత్తిని 30% పెంచాలని లక్ష్యంగా పెట్టుకోవటం జరిగింది. 1962లో చైనాతో, 1965లో పాకిస్థాన్‌తో యుద్ధం, తీవ్రమైన వర్షాభావ పరిస్థితుల కారణంగా భారత్ తన లక్ష్యాన్ని చేరుకోవటంలో విఫలమైంది. ధరలు 36.4% పెరిగాయి. కావున ఈ ప్రణాళికను జబ్బుపడిన ప్రణాళిక అంటారు.
2. దేశ విభజన తర్వాత పాకిస్థాన్‌తో విభేదాలు చాలాకాలం పాటు కొనసాగడం, ఈ ప్రణాళికా కాలంలో భారతదేశంపై చైనా దురాక్రమణ, ఇరుదేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు భారత కరెన్సీ విలువ తగ్గటానికి కారణమైనది.
3. 1964 నుండి 1966 వరకు పేలవమైన రుతు పవనాల కారణంగా దేశం పెద్ద మొత్తంలో కరువు పరిస్థితులను ఎదుర్కొన్నది. వీటి కారణంగా వ్యవసాయ ఉత్పత్తి వృద్ధి లక్ష్యాలు నెరవేరలేదు.
4. వ్యవసాయోత్పత్తి సంవత్సరానికి 82 మిలియన్ టన్నుల నుండి 72 మిలియన్ టన్నులకు పడిపోవటం ఫలితంగా ఆహారం మరియు వినియోగ ఉత్పత్తుల ధరలు గణనీయంగా పెరిగాయి. అందువల్ల మూడవ ప్రణాళికను అత్యంత విఫలమైన ప్రణాళికగా పేర్కొనవచ్చు.

**వార్షిక ప్రణాళికలు (1966-69) :**

❍ 1962లో చైనాతో యుద్ధం, 1965లో పాకిస్థాన్‌తో యుద్ధం, వర్షాభావ పరిస్థితులు, 3వ ప్రణాళిక విజయవంతం కాకపోవడం, ద్రవ్యోల్బణ ఒత్తిడి, నిధుల కొరత మొదలైన కారణాల వల్ల 4వ ప్రణాళికను ప్రారంభించలేకపోయాము. 1966-69 మధ్య వార్షిక ప్రణాళికలను ప్రవేశపెట్టారు. ఈ మూడు వార్షిక ప్రణాళికల కాలాన్ని ప్రణాళికా విరామం లేదా ప్రణాళిక సెలవు (ప్లాన్ హాలిడే) అంటారు.

❍ 3వ ప్రణాళిక తర్వాత మూడు వార్షిక ప్రణాళికలు అమలు చేసారు. మొదటి, రెండవ మరియు మూడవ వార్షిక ప్రణాళిక కాలాలు వరుసగా 1966-67, 1967-68 మరియు 1968-69. ఈ ప్రణాళికల అంచనా వ్యయం రూ. 6625 కోట్లు. 1966-67లో రూ. 2221 కోట్లు, 1967-68లో రూ. 2246 కోట్లు, 1968-69లో రూ. 2346 కోట్లు కేటాయించారు.

❍ ఈ వార్షిక ప్రణాళికనే స్వల్పకాలిక ప్రణాళికలు లేదా పిగ్మీ ప్రణాళికలు అని కూడా అంటారు.

**వార్షిక ప్రణాళికలు- చేపట్టిన కార్యక్రమాలు :**

❍ 1966 ఖరీఫ్ సీజన్ నుండి హరితవిప్లవం ప్రారంభమైనది. ఆహారధాన్యాల ఉత్పత్తిని పెంచడం ఈ విప్లవం ఉద్దేశ్యం.

❍ 1966లో రెండవసారి మూల్యహీనీకరణ, కనీస పంటల మద్దతు ధర విధానం, ఇండియన్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు ప్రారంభం.

❍ 1968లో నేషనల్ టెక్స్‌టైల్ కార్పొరేషన్ ఏర్పాటు.

❍ 1969లో నారీమన్ కమిటీ సిఫార్సుల మేరకు లీడ్ బ్యాంక్ పథకం ప్రారంభమైనది.

**12. రెండోసారి మూల్యహీనీకరణ జరిగిన సంవత్సరం**
ఎ. 1966 జూన్ బి. 1967 జూలై
సి. 1968 ఆగష్టు డి. 1968 జూలై
జవాబు : ఎ

**13. వార్షిక ప్రణాళికల (1966-69) కాలానికి గల మరొక పేరు :**
ఎ. ప్లాన్ హాలిడే బి. పిగ్మీ ప్రణాళిక
సి. ప్రణాళికా విశ్రాంతి డి. పైవన్నీ
జవాబు : డి

**14. లీడ్ బ్యాంక్ పథకం ప్రారంభమైన సంవత్సరం**
ఎ. 1966 బి. 1967
సి. 1968 డి. 1969
జవాబు : డి

**15. వ్యవసాయ పంటల కనీస మద్దతు ధర విధానం ప్రారంభమైన సంవత్సరం**
ఎ. 1968 బి. 1969
సి. 1966 డి. 1967

**1. నాలుగవ పంచవర్ష ప్రణాళికా కాలంలో జరిగిన యుద్ధం?**
ఎ. కార్గిల్ యుద్ధం బి. బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం
సి. ఇండో-పాకిస్తాన్ యుద్ధం
డి. బి మరియు సి
జవాబు : డి

**2. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్లానింగ్ బోర్డు ఏర్పడిన ప్రణాళిక**
ఎ. రెండవ ప్రణాళిక బి. ఆరవ ప్రణాళిక
సి. నాలుగవ ప్రణాళిక డి. ఏడవ ప్రణాళిక
జవాబు :

**3. నాలుగవ ప్రణాళిక ఈ కింది నమూనా ఆధారంగా రూపొందించబడింది.**
ఎ. మహలనోబిస్ నమూనా
బి. హారడ్-డోమర్ నమూనా
సి. అశోక్‌రుద్ర, అలెన్ మన్నె
డి. అశోక్ మెహతా నమూనా
జవాబు : సి

**4. నాలుగవ ప్రణాళిక వైఫల్యానికి ప్రధాన కారణం**
ఎ. చమురు ధరల పెరుగుదల
బి. బంగ్లాదేశ్ కాందిశీకుల భారం
సి. 1971లో జరిగిన ఇండో-పాక్ యుద్ధం
డి. పైవన్నీ
జవాబు : డి

**5. ఈ క్రింది అంశాలను, అవి జాతీయం చేయబడిన సంవత్సరముల ఆధారంగా జతపరుచుము**

## ప్రాక్టీస్ ప్రశ్నలు

| జాతీయం చేయబడిన అంశము | సంవత్సరము |
|---|---|
| 1. 14 బ్యాంకుల జాతీయకరణ | ఎ. 1973 |
| 2. జిఐసి | బి. 1969 |
| 3. పెట్రోలు | సి. 1970 |
| 4. బొగ్గు | డి. 1972 |

ఎ. 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
బి. 1-బి, 2-డి, 3-సి, 4-ఎ
సి. 1-సి, 2-బి, 3-డి, 4-ఎ
డి. 1-ఎ, 2-సి, 3-బి, 4-డి
జవాబు : బి

**నాలుగవ పంచవర్ష ప్రణాళిక (1969-1974) :**

❍ ఈ ప్రణాళిక 1969-70 నుండి 1973-74 వరకు కొనసాగింది. అశోక్‌రుద్ర, అలెన్, మన్నెల నమూనా ఆధారంగా డి.ఆర్. గాడ్గిల్ ఈ ప్రణాళిక ముసాయిదాను రూపొందించెను. సుస్థిర వృద్ధి, ఆర్థిక స్వావలంబన, గరీబీ హఠావో మొదలైనవి ఈ ప్రణాళిక లక్ష్యాలుగా నిర్ణయించారు. ప్రణాళిక సంఘం అధ్యక్షులు ఇందిరాగాంధీ, ఉపాధ్యక్షులు డి.ఆర్. గాడ్గిల్.

❍ ఈ ప్రణాళిక అంచనా వ్యయం రూ.15,902 కోట్లు కాగా వాస్తవంగా అయిన వ్యయం రూ.15,779 కోట్లు.

❍ ఈ ప్రణాళికలో వ్యవసాయం, నీటి పారుదలకు అత్యధికంగా 28.3% నిధులను కేటాయించారు. పరిశ్రమలు మరియు ఖనిజాలపై 19.7%, రవాణా మరియు సమాచారంపై 19.5%, సాంఘికసేవలపై 18.9% వ్యయం చేసారు.

❍ ప్రణాళిక వృద్ధి లక్ష్యం 5.7% కాగా 3.3% వృద్ధి నమోదైనది.

లక్ష్యాలు :

ధరల స్థిరత్వంతో కూడిన వృద్ధిని సాధించడం
ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించి పిఎల్-480 కింద వాటి దిగుమతులను నిలిపివేయడం
మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి ఏకీకృత ఆర్థిక విధానాలను రూపొందించడం
అదనపు శ్రమతో ఆదాయాన్ని పెంచడం, ఉత్పత్తి వ్యవస్థను వేగవంతం చేయడం ద్వారా గ్రామీణ జనాభా మరియు ఆహార సరఫరా రంగానికి ప్రాధాన్యత ఇవ్వడం.

**4వ ప్రణాళిక-వివిధ కార్యక్రమాలు :**

❍ హజారీ కమిటీ సిఫార్సుల మేరకు 14 వాణిజ్య బ్యాంకులను జులై 14,1969లో జాతీయం చేసారు. ఇదే సంవత్సరంలో సుభీమల్ దత్ కమిటీ సిఫార్సుల ననుసరించి ఎంఆర్‌టిపి యాక్ట్‌ను ఏర్పాటు చేసారు. తర్వాత ఈ చట్టాన్ని 1991లో నిలిపివేసి, ఈ చట్టం స్థానంలో కాంపిటీషన్ యాక్ట్ 2002ను రాఘవన్ కమిటీ సూచనల మేరకు ఏర్పాటు చేసారు.

❍ ఎంఆర్‌టిపి కమిషన్‌కు మొదటి అధ్యక్షుడుగా పి.సి. మహలనోబిస్ 1970లో నియమింపబడ్డారు. 1970లో నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు, పెట్రోల్ జాతీయం చేయడం, ఆపరేషన్ ఫ్లడ్ (పాల ఉత్పత్తుల పెంపు) మొదలైనవి ఏర్పాటు చేయబడ్డాయి.

❍ 1971లో ఖాయిలాపడ్డ పరిశ్రమల పునరుద్ధరణ పథకం, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి మండలి, గ్రామీణ పనుల పథకం మొదలైనవి ఏర్పాటు చేసారు.

❍ 1972లో జనరల్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్ (జిఐసి) జాతీయం, వన్యప్రాణి సంరక్షణ చట్టం, మహారాష్ట్రలో ఉపాధి హామీ పథకం, గ్రామీణ నీటి సప్లై పథకం మొదలైనవి ఏర్పాటు చేసారు.

❍ భారతదేశంలో మొదటిసారిగా 1972-73లో విదేశీ వర్తక సంతులనంలో స్వల్పమిగులు (103 కోట్ల రూపాయల మిగులు) ఏర్పడింది. రెండవసారి 1976-77లో రూ. 69 కోట్లు మిగులు ఏర్పడింది. 1973లో భూగర్భ జలాల అభివృద్ధి కోసం డ్రాట్ ప్రోన్ ఏరియా ప్రోగ్రాం (డిపిఎపి), గ్రామీణ ఉపాధికోసం క్రాష్ స్కీమ్ ఫర్ రూరల్ ఎంప్లాయ్‌మెంట్ (సిఎస్ఆర్ఇ), మార్జినల్ ఫార్మర్స్ అగ్రికల్చర్ లేబర్ ఏజెన్సీ (ఎమ్ఎఫ్ఎఎల్ఏ) ఏర్పాటు చేసారు. అదేవిధంగా 1972-73లో గ్రామీణ బలహీన వర్గాల వారికి సహాయం కోసం ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్ (ఇజిఎస్), గ్రామాల్లో తాగునీరు కల్పించడం కోసం ఆక్సిలరేటెడ్ రూరల్ వాటర్ సప్లయి ప్రోగ్రాం (ఏఆర్‌డబ్ల్యుయస్‌పి) ఏర్పాటు చేసారు.

❍ 1974మే 18న రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో అణు పరీక్ష నిర్వహించారు.

❍ ఈ ప్రణాళికను విఫలమైన ప్రణాళికగా పేర్కొంటారు. ముఖ్యంగా పాకిస్తాన్‌తో యుద్ధం, బంగ్లాదేశ్ శరణార్థుల సమస్య, పారిశ్రామిక అభివృద్ధి కోసం ఖర్చు చేయాల్సిన నిధులను యుద్ధం కోసం ఖర్చు చేయాల్సి రావడం మొదలైన ప్రతికూల పరిస్థితుల వల్ల ఈప్రణాళిక అనుకున్న లక్ష్యాలను సాధించటంలో విఫలమైనదని చెప్పవచ్చు. బుద్ధుడు నవ్వాడు అనే సంకేతంతో రాజస్తాన్ ఎడారిలోని పోఖ్రాన్లో అణుపరీక్షలు నిర్వహించడం వల్ల అమెరికా ఆగ్రహానికి గురై ఆ దేశ సహాయంలో కోతపడడం కూడా ప్రణాళిక విఫలమవటానికి ఒక కారణం. అయినప్పటికీ ఈ ప్రణాళికలో అనేక గ్రామీణాభివృద్ధి పథకాల ఏర్పాటుతో పేదరిక నిర్మూలనకు, ఉపాధి అవకాశాల కల్పనకు దోహదపడిందని చెప్పవచ్చు. మొత్తానికి పారిశ్రామిక రంగంలో 9% వృద్ధిరేటును సాధించాలనే లక్ష్యం కలగానే మిగిలిపోయింది.

**6. ఐదవ పంచవర్ష ప్రణాళిక యొక్క ప్రాథమిక లక్ష్యం**
ఎ. శీఘ్ర పారిశ్రామికీకరణ
బి. ఆహారం-పని-ఉత్పాదకత
సి. పేదరిక నిర్మూలన డి. సమ్మిళిత వృద్ధి
జవాబు : సి

**7. క్రింది ఏ పంచవర్ష ప్రణాళికను జనతా ప్రభుత్వం రద్దు చేసినది?**
ఎ. ఏడవ ప్రణాళిక బి. ఐదవ ప్రణాళిక
సి. ఎనిమిదవ ప్రణాళిక డి. నాల్గవ ప్రణాళిక
జవాబు : బి

8. డి.పి.ధార్ ఐదవ ప్రణాళికలో ఈ క్రింది ఏ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు?
ఎ. నాబార్డ్ స్థాపన
బి. క్షామ పీడిత ప్రాంతాల అభివృద్ధి పథకం
సి. స్వచ్ఛ భారత్ అభియాన్
డి. కనీస అవసరాల కార్యక్రమం

9. ఐదవ ప్రణాళిక ఏ ప్రధానమంత్రి కాలంలో తిరస్కరించబడినది?
ఎ. రాజీవ్‌గాంధి బి. మొరార్జీ దేశాయ్
సి. చంద్రశేఖర్ డి. పి.వి. నరసింహారావ్
జవాబు : బి

10. ఈ క్రింది అంశాలను జతపరచుము

| | |
|---|---|
| ఎ. 20 సూత్రాల కార్యక్రమం | 1. 1975 అక్టోబరు 2 |
| బి. మొదటి జాతీయ జనాభా విధానం | 2. 1975 జూలై 1 |
| సి. అంత్యోదయ కార్యక్రమం | 3. 1976 |
| డి. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు | 4. 1977 |

ఎ. ఎ-2, బి-3, సి-4, డి-1
బి. ఎ-4, బి-3, సి-1, డి-2
సి. ఎ-4, బి-1, సి-2, డి-3
డి. ఎ-2, బి-4, సి-1, డి-3
జవాబు : ఎ

❍ వివరణ: ఐదవ పంచవర్ష ప్రణాళిక (1974-1979) పి.ఎన్. హక్సర్ ఉపాధ్యక్షతన ప్రణాళికా సంఘం 1974-79 మధ్యకాలంలో ఈ ప్రణాళికను అమలు చేసింది. ప్రణాళికా సంఘం అధ్యక్షులు ఇందిరా గాంధీ, మొరార్జీదేశాయ్.

❍ పేదరిక నిర్మూలన, స్వావలంబనకు ప్రాధాన్యమిస్తూ ఈ ప్రణాళికను సి. సుబ్రహ్మణ్యం, డి.పి.ధర్‌లు రూపొందించారు.

❍ ప్రణాళికలో పరిశ్రమలు, ఖనిజాలపై అత్యధికంగా 19.7% నిధులను కేటాయించారు. విద్యుత్‌పై 18.8% రవాణా, సమాచారంపై 17.4%, సాంఘిక సేవలపై 17.3% నిధులు కేటాయించారు.


**లక్ష్యాలు :**
1. పేదరిక నిర్మూలన, ఆర్థిక స్వావలంబన
2. ఉపాధికల్పన. 3. నిత్యావసర వస్తువుల సేకరణ, పంపిణీ
4. వ్యవసాయ ఉత్పత్తి, రక్షణలో స్వావలంబన సాధించడం
5. స్థూల జాతీయోత్పత్తి మెరుగైన వృద్ధిని సాధించడం. దేశంలో 1975లో అత్యవసర పరిస్థితి విధించడం, 1977లో జనతా ప్రభుత్వం అధికారంలోకి రావడంతో 1978లో ఈ ప్రణాళికను ముగించారు.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

APPSC, TSPSC UPSC(Civils) Exams Special

# INDIAN SOCIETY



## కుటుంబం (FAMILY)

- ఫ్యామిలీ అనే పదం ఫేములస్ అనే రోమన్ పదం నుండి, ఫెమిలియా అనే లాటిన్ పదం నుండి వచ్చింది.
- ఫేములస్ అంటే సేవకుడు, ఫెమిలియా అంటే కుటుంబం అని అర్ధం.
- కుటుంబం – వివాహ/రక్త సంబంధం ద్వారా బంధుత్వం కలిగి ఉన్నవారు అందరూ ఒకే ఇంట్లో నివసించడం.
- కుటుంబ వ్యవస్థకి పునాది వివాహం – సామాజిక వ్యవస్థకి మూలం కుటుంబం
- అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం మే 15

**కుటుంబ ఆవిర్భావ సిద్ధాంతాలు :**

1. **స్వైర వివాహ సిద్దాంతము –** ఫ్లిస్ ప్రతిపాదించారు.
   లైంగిక ప్రక్రియలపైన నియంత్రణ లేకుండా ఉన్న పురాతన సమాజాల నుండి కుటుంబం ఆవిర్భవించింది.
2. **పితృ వంశీయ కుటుంబ సిద్ధాంతం :** అరిస్టాటిల్, ప్లేటో
   దీనిని విస్తరించింది – హెన్నీ మెయిన్
   పురుషుడు ఆధిక్యత వహిస్తాడు కావున మొదట ఏర్పడిన కుటుంబం ఈ రకానికి చెందినదే.
3. **మాతృవంశీయ కుటుంబ సిద్ధాంతం (మల్టీలీనియల్ ఫామిలీ థియరీ) :** బ్రిఫాల్టిస్
   పురాతన సమాజాల్లో విచ్చలవిడి శృంగారం ద్వారా జన్మించిన పిల్లలకి బాధ్యత తల్లి మాత్రమే కుటుంబాన్ని ఏర్పర్చేది.
4. **పరిణామ సిద్ధాంతం (ఎవల్యూషన్ థియరీ) :** మోర్గాన్
   పరిణామ క్రమంలో అనేక అంశాలు కుటుంబ ఆవిర్భావానికి తోడ్పడ్డాయి.
5. **ఏకపత్నీ సిద్ధాంతం (మోనోగమీ థియరీ) :** వెస్టర్ మార్క్
   - వెస్టర్ మార్క్ బుక్ – ద హిస్టరీ ఆఫ్ హ్యూమన్ మ్యారేజ్
   - ఈ సిద్ధాంతాన్ని బలపరిచింది చార్లెస్ డార్విన్, జుకర్మాన్, మలినోస్కీ
   - పురుషుడు తన అవసరాలు, కోరికలు తీర్చుకోవడానికి స్త్రీ సరిపోతుందని నమ్మకం.
6. **బహుళార్ధక సిద్ధాంతం : (మల్టిపుల్ ఫాక్టర్ థియరీ)**
   మైకైవర్, రాల్ఫ్లింటన్‌లు ప్రతిపాదించారు.
   కుటుంబం ఏర్పాటుకు అనేక కారకాలు తోడ్పడును.
   ఉదా. : సెక్స్ (మైథునం), ప్రత్యుత్పత్తి, ఆర్ధిక వ్యవస్థాపన.

**కుటుంబం - ముఖ్య లక్షణాలు**

- సొసైటీ అనే గ్రంథంలో ఆర్.ఎమ్. మెకైవర్ కొన్ని లక్షణాలను వివరించాడు.

1. విశ్వవ్యాపితం (యూనివర్సలరీ)
2. ఆప్యాయతానురాగాలు (ఎమోషనల్ బేసిస్)
3. అధ్యయన కేంద్రం (ఎడ్యుకేటివ్ రోల్)
4. పరిమితమైన ప్రమాణం (లిమిటెడ్ యూనిట్స్)
5. కేంద్ర స్థానం (న్యూక్లియర్ పొజిషన్)
6. సభ్యుల మధ్య బాధ్యతాయుత తత్వం (సెన్స్ ఆఫ్ రెస్పాన్సిబిలిటి ఎమాంగ్ ద మెంబర్స్)
7. సాంఘిక నియంత్రణ (సోషల్ రెప్యుటేషన్)
8. శాశ్వతత్వం – పరివర్తన ( పర్సిస్టెన్స్ & ఛేంజ్)

1. **విశ్వ వ్యాపితం (యూనివర్సలిటి) :**
   కుటుంబాలు లేని మానవ సమాజం లేదు
   కుటుంబ వ్యవస్థ లేని కాలం లేదు
   కుటుంబ వ్యవస్థ సర్వకాలాల్లో సర్వత్ర వ్యాపించి ఉంది.
2. **ఆప్యాయతానురాగాలు (ఎమోషనల్ బేసిస్) :**
   - కుటుంబ సభ్యులని రక్త సంబంధం, ప్రేమానురాగాలు బందిస్తాయి.
   - ఈ బంధాలు అన్ని ప్రాథమికంగా కుటుంబ సంస్కృతికి దోహదపడుతాయి.
3. అధ్యయన కేంద్రం (ఎడ్యుకేటివ్ రోల్) :
   - కుటుంబం మానవుని ప్రాథమిక పాఠశాల సమాజంలోని ప్రమాణాలని, ఆచార వ్యవహారాలని, సాంఘీకరణం ద్వారా కుటుంబంలోనే నేర్చుకుంటారు.
   - నాగా, ముండా, ఒరాన్, గోండులలో విద్యాబుద్ధులు నేర్పించేది యువత నిద్రశాల
4. **పరిమితమైన ప్రమాణం (లిమిటెడ్ యూనిట్స్) :**
   ప్రపంచంలో అన్ని సామాజిక వ్యవస్థల (గోత్రం, రక్తసంబంధం) కన్నా కుటుంబం చిన్నది.
5. **కేంద్రస్థానం (న్యూక్లియర్ పొజిషన్) :**
   - సమాజంలోని అన్ని సంస్థలలోను కుటుంబం కేంద్ర స్థానాన్ని వహిస్తుంది.
   - ప్రతివ్యక్తి ముందుగా కుటుంబంలో సభ్యుడుగానే పుడతాడు. తర్వాత సమాజంలో సభ్యుడవుతాడు.
6. **సభ్యుల మధ్య బాధ్యతాయుతతత్వం (సెన్స్ ఆఫ్ రెస్పాన్సిబిలిటి ఎమాంగ్ ద మెంబర్స్) :**
   - సభ్యుల మధ్య ఉండే ప్రేమానురాగాలు తమ కుటుంబ సభ్యుల అభివృద్ధి కోసం బాధ్యతగా పాటుపడతారు.
7. **సాంఘిక నియంత్రణ :**
   - నైతిక విలువలని, వ్యక్తిత్వాన్ని నేర్పును
   - ఇది సాంస్కృతిక వారసత్వ కేంద్రం
   - సామాజిక విధుల నిర్వహణలో కుటుంబం కట్టుబాట్లు, జానపద రీతులు, ఆంక్షలు, సాంఘిక ప్రమాణాల ద్వారా కుటుంబం వ్యక్తులని నియంత్రిస్తుంది.
   - మర్డాక్ ప్రకారం కుటుంబం సాంఘీకరణకి ప్రాథమిక అవసరం.
8. **శాశ్వతత్వం – పరివర్తన : (పర్సిస్టన్స్ / ఛేంజ్)**
   - కుటుంబాన్ని ఒక సామాజిక వ్యవస్థగా తీసుకుంటే, అది మనిషి పుట్టినప్పటినుండి ఈనాటివరకు శాశ్వతంగా ఉన్న వ్యవస్థ.
   - పుట్టడం చనిపోవటం 'వివాహ సంబంధాల ద్వారా కొత్త సభ్యులు చేరడం ద్వారా కుటుంబం అనేది కొత్త పాత సభ్యుల ద్వారా నిత్య నూతనంగా పరివర్తన చెందుతుంది.

**కుటుంబం - విధులు**

- సమాజ స్థాపన కొరకు బేసిక్ సమూహంగా ఏర్పడిన కుటుంబం ముఖ్యంగా 3 విధులను నిర్వర్తిస్తుంది.

1. **దైహిక విధులు : (బయోలాజికల్ ఫంక్షన్స్)**
   - వివాహ వ్యవస్థ వలన స్త్రీ పురుషులు లైంగిక తృప్తిని పొందుతూ, సాహచర్యాన్ని, ప్రేమానురాగాలను తృప్తి పరుచుకుంటూ సంతానాన్ని కని, వారిని సంరక్షించి బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దుతారు.
2. **సామాజిక విధులు : (సోషియోలాజికల్ ఫంక్షన్స్)**
   - సామాజిక నియంత్రణకి కుటుంబమే ప్రధానపాత్ర వహిస్తుంది.
   సంతానం రక్షణకి ఏర్పడిన ప్రాథమిక సమూహం వ్యక్తి సామాజికీకరణకి తోడ్పడుతుంది.
   - అన్యోన్య సహకారం, పరస్పర మైత్రి, ధర్మాధర్మాలు మొదలైనవి కుటుంబం నేర్పిస్తుంది.
3. **ఆర్థిక విధులు : (ఎకనామిక్ ఫంక్షన్స్)**
   - మానవుని ప్రాథమిక అవసరాలు తిండి, బట్ట, వసతి కుటుంబమే కల్పిస్తుంది.
   - ఆర్థిక భద్రతకి ప్రథమ సోపానం కుటుంబం, ఆస్తి, వారసత్వానికి సాధనం.
   - శ్రమ విభజన చేసేది కుటుంబం. ఉదా. : వయస్సు, లింగభేదం, అంతస్థు, అధికారం, బంధుత్వం.
   ఒక్క మాటలో చెప్పాలంటే లైంగిక తృప్తి, సంతానోత్పత్తి, అనురాగం, సహజీవనం లేకపోతే సమాజం ఉండదు.
   - ఆర్థిక విధులు లేకుంటే జీవితమే ఉండదు.
   సంరక్షణ, పోషణ మొ.వి లేకుంటే సంస్కృతి ఉండదు.

**కుటుంబ నిర్మాణం** (స్ట్రక్చర్ ఆఫ్ ఫామిలీ)

- వివాహం, నివాసం, అధికారం, వంశానుక్రమం, వారసత్వ సంక్రమణం, సభ్యత్వం వంటి అంశాలు కుటుంబ నిర్మాణానికి కారణం.

1. **వివాహం (మ్యారేజ్) :** కుటుంబం యొక్క రూపములు, కుటుంబ వ్యవస్థ, వివాహ వ్యవస్థ పరస్పర సంబంధాల ద్వారా ఏర్పడతాయి.
   ఉదా. : ఏక వివాహం, బహు భార్యత్వం, బహుభర్తుత్వం వల్ల కుటుంబాలు ఏర్పడతాయి.
2. **వంశానుక్రమం (డిసెంట్) :**
   వంశానుక్రమాన్ని బట్టి కుటుంబరూపం ఉంటుంది.
   పితృవంశీయ కుటుంబం, మాతృ వంశీయ కుటుంబం
3. **ద్వంద్వ వంశానుక్రమం :**
   బ్రెజిల్‌లో అపినయ అనే సమాజంలో స్త్రీ సంతానం అంతా మాతృవంశాలతో పురుష సంతానం అంతా పితృ వంశానుక్రమంతో గుర్తిస్తారని సోషల్ స్ట్రక్చర్ అనే గ్రంథంలో తెలిపినది – మర్డోక్.

**నివాసం :** నివాసపరంగా కుటుంబం 5 రూపాలలో ఉంటుంది. నివాసస్థల నిర్ణయం ఆయా సమాజాల ఆచారాల ప్రకారం జరుగుతాయి.

1. పతిస్థానిక కుటుంబం (పాట్రిలోకల్ రెసిడెన్స్) : వివాహం తర్వాత భర్త గృహంలో నివాసం. ఉదా. : ఒరాన్, హెూ, మనం.
2. పత్నీ స్థానిక కుటుంబం (మాట్రిలోకల్ రెసిడెన్స్) : భార్య గృహంలో నివాసం పెళ్ళి తర్వాత. ఉదా. : ఖాసీలు
3. మాతుల స్థానిక కుటుంబం (అవన్క్యులోకల్ రెసిడెన్స్) : భర్త తన మేనమామ ఇంటి దగ్గర నివాసం ఏర్పాటు చేసుకుంటాడు వివాహం తర్వాత.
4. ద్విస్థానిక కుటుంబం : (బైలోకల్ రెసిడెన్స్) వివాహం తర్వాత భార్యాభర్తల ఇద్దరి సమ్మతితో భార్య పుట్టింటికి/భర్త పుట్టింటికి గాని వెళ్ళి కాపురం చేస్తారు.
5. **నూత్న స్థానిక కుటుంబం (నియోలోకల్ రెసిడెన్స్) :** ఎక్కడికీ వెళ్ళకుండా వారికి నచ్చిన చోట కాపురం ఉదా. : చెంచులు.

4. **అధికారం : (అథారిటీ)**
   కుటుంబరూపం అధికార నిర్ణయాన్ని బట్టి కూడా మారుతుంది.
   మాతృమూలక కుటుంబం, పితృమూలక కుటుంబం
5. **వారసత్వ సంక్రమణం (ఇన్‌హెరిటెన్స్)**
   - వారసత్వ సంక్రమణం వల్లే కుటుంబ నిర్మాణం జరుగుతుంది.
   - పితృ వంశీయ కుటుంబం. ఆస్తి తండ్రి నుండి వారసత్వంగా వస్తుంది. ఉదా. : సంతాల్, గోండ్, ఒరాన్, హెూ, చెంచు
   - మాతృ వంశీయ కుటుంబం. ఉదా. : ఖాసీలు
6. **సభ్యత్వం (మెంబర్‌షిప్) :** కుటుంబసభ్యులు ఎవరనేది నిర్ణయిస్తుంది. సభ్యత్వం ప్రకారం కుటుంబం 2 రూపాల్లో ఉంటుంది.
   - 1. ప్రాథమిక కుటుంబం (ప్రైమరీ ఫామిలీ) దీనికి ఇతర పేర్లు వ్యష్టి/కనిష్ట/ఏక/అణు/న్యూక్లియర్
   ఉదా. : బిర్‌హర్, జవాంగ్, చెంచు, గోండు, సవరలు
   2. సమ్మిశ్ర కుటుంబం (కాంపోజైట్ ఫామిలీ) : ప్రాథమిక కుటుంబంలోని సంతానంకి వివాహం అయితే అది సమ్మిశ్రగా మారును.
   పుట్టింట్లో కూతురు ఉండాలా? కొడుకు ఉండాలా అనేది సమ్మిశ్ర కుటుంబ స్వరూపం పైన ఆధారపడి ఉంటుంది.
   సమ్మిశ్రలో కుటుంబ సభ్యుల సంఖ్య ఎక్కువ.

**సమ్మిశ్ర కుటుంబాల వర్గీకరణ**

1. విస్తృత కుటుంబం – 1. ఏక స్థానిక కుటుంబం.
   2. ద్విస్థానిక కుటుంబం
   పతిస్థానిక విస్తృత కుటుంబం, పత్నీ స్థానిక విస్తృత కుటుంబం, మాతుల స్థానిక విస్తృత కుటుంబం
2. బహు భార్యత్వ సమ్మిశ్ర కుటుంబం
3. బహు భర్తుత్వ సమ్మిశ్ర కుటుంబం

1. విస్తృత కుటుంబం : ఎక్స్‌టెన్డ్ ఫామిలీ
   2 లేదా అంతకంటే ఎక్కువ తరాలు ఉంటారు.
   1. పతిస్థానిక విస్తృత కుటుంబం (పాట్రిలోకల్ ఎక్స్‌టెన్డెడ్ ఫామిలీ)
   దీనిలో సోదరులు, వారి భార్యలు, పెళ్ళికాని పిల్లలు, పెళ్లైన పిల్లలు–వారి భార్యలు, సంతానం ఉంటారు.
   అందరి సంపాదన కుటుంబం కోసం వాడే అధికారం పెద్దకి ఉంటుంది.
   దేశంలో గ్రామాల్లో బస్తీలలో కనిపిస్తుంది.
2. పత్నీ స్థానిక విస్తృత కుటుంబం : (మాట్రీ లోకల్ ఎక్స్‌టెన్డెడ్ ఫామిలీ)
   దీనిలో ఒకరో, అక్కచెల్లెళ్ళు, వారి పెళ్ళికాని పిల్లలు, (ఆడ), వారి పిల్లలు ఉంటారు.
   వారి భర్తలు, వారి బిడ్డల భర్తలు, వాళ్ళ మధ్య ఏర్పాటుతో ఉంటుంది. స్త్రీలలో పెద్దవారిదే అధికారం.
   ఉదా. : కేరళ–నాయర్, అస్సాం, మేఘాలయ–ఖాసీ, గారో



Dr. P.Harish, Director
Perfect Academy,
Hyderabad